# కర్నూలు | నంద్యాల
# వార్త

24 అక్టోబరు, 2022 సోమవారం పేజీలు 4


# ప్రతి ఇంటా.. ఆనంద దివ్వేలు వెలగాలి..!

**- చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక..దీపావళి..**
**- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం**



**ఆలూరు, అక్టోబరు 23, ప్రభాతవార్త**

ప్రతి ఇంటా..ఆనంద దివ్వేలు వెలగాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. ఆదివారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి గుమ్మనూరు జయరాం ప్రభాతవార్తతో మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక..దీపావళి.. నిలుస్తుందన్నారు. జ్ఞానానికి..ఆనందానికి..వికాసానికి..విజయాల కు..ప్రతిరూపం దీపావళి అన్నారు. జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తిల శోభావలి అని ఎన్నో విజయోత్సవ చరిత్రలను కలిగిన దివ్య చరితావలి దీపావళి అన్నారు. దీపావళి అంటే దీపాల వరుస ఈ దీపావళి ఆంధ్రప్రదేశ్‌కు విజయాల వరుస కావాలని మంత్రి ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరికి సకల శోభాలు, శాంతి సౌభాగ్యాలు..అందించాలని ప్రతి ఇంట ఆనందపుకాంతులు వెదజల్లాలని, అజ్ఞాందకారాలు తొలగి..విజ్ఞానపు వెలుగులు, ఆనంద దివ్వేలు వెలగాలన్నారు. రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికి దీపావళి శుభాకాంక్షలు మంత్రి జయరాం తెలియజేశారు.





"దీపావళి అంటే దీపాల వరుస, అంధకారాన్ని పారదోలేది వెలుగు..ఆ వెలుగును అందించేది దీపం.. అలాగే మనిషిలోని అజ్ఞాన అంధకారాన్ని తొలిగించి జ్ఞాన జ్యోతిని వెలిగించాలనే నిగూడార్థంతో జరుపుకునే వేడుక దీపావళి.. విజయానికి, 'నరకబాధల' నుంచి విముక్తి పొందిన సంతోషానికి ప్రతీక దీపావళి".. "చీకటి వెలుగుల రంగేళీ.. జీవితమే ఒక దీపావళి.. మన జీవితమే ఒక దీపావళి.. అంటాడో సినికవి.. నిజమే అజ్ఞాన అంధకారాన్ని పారద్రోలి, విజ్ఞాన కాంతులను ప్రసరింప చేసేదే దీపావళి.. తిమిరంపై సమరం సాగించి, విజయం సాధించి, వెలుగు దివ్వెలను వెలిగించేది.. మన జీవితంలో కష్టాల చీకట్లు శాశ్వితం కాదు..సుఖ సంతోషాల కాంతులు వస్తాయి.. అందుకే నిరుత్సాహ పడకుండ జీవనసారం సాగించాలి అనే అంతరార్థం దీపావళి పండుగ మానవాళికిచ్చే మహత్తర సందేశం..

• వివరాలు 2లో

# చైతన్య దీప్తుల శోభావళి.. దీపావళి..!

కోసిగి, ప్రభాతవార్త

• పూసెను వెలుగుల దోసిట.. తొలిగెను చీకటి ముంగిట..

## 25న పాక్షిక.. సూర్యగ్రహణం..



**కోసిగి, అక్టోబరు 23, ప్రభాతవార్త :**

ఆశ్వయుజ బహుళ అమావాస్య అనగా ఈ నెల 25 తేది మంగళవారం సాయంత్రం పాక్షిక సూర్య గ్రహణం పడుతున్నట్లు ప్రముఖ జ్యోతిష్య శాస్త్ర నిపుణులు తెలుపుతున్నారు.. ఈ సూర్యగ్రహణం కేతుగ్రస్త, కృష్ణ వర్ణ, పాక్షిక సూర్య గ్రహణం స్పర్శ కాలం అనగా పట్టు సాయంత్రం 5.02 గంటలకు వస్తుండుగా మధ్య కాలం సాయంత్రం 5.33 గంటలు అవుతుందని, మోక్షా కాలం అంటే విడుపు సాయంత్రం 6.32 గంటలకు సూర్యుడు మొత్తం కనిపించదన్నారు.. గ్రహణం ఆద్యంత పుణ్యకాలం 31 నిమిషాల పాటు ఉంటుందన్నారు.. కాగా ఈ గ్రహణం స్వాతి నక్షత్రం, తులారాశి నందు సంభవిస్తున్న కారణంగా స్వాతి నక్షత్ర జాతకులు, తులారాశి వారు ఈ గ్రహణం చూడరాదన్నారు.. అలాగే గ్రహన అనంతరం యధావిధిగా గ్రహణ శాంతి చేసుకోవాలని సూచించారు.. శుద్ధ మోక్షమైన తరువాత విడుపు స్నానమాచరించి ప్రత్యాబ్ధికమును పెట్టాలన్నారు.. అలాగే నిత్య భోజనాలు మధ్యాహ్నం 12 గంటల లోపే పూర్తి చేయుట మంచిదని సూచించారు.. గ్రహణ శాంతి స్వాతి నక్షత్ర జాతకులు, తులారాశి వారు జన్మరాశి, జన్మ నక్షత్ర గ్రహణ దోష నివృత్తికి, శుభఫల ప్రాప్తి కొరకు బంగారంతో సూర్యబింబాన్ని, వెండితో నాగబింబాన్ని చేయించి కేజీ గోధుమలు, కేజీ ఉలవలు, ఉన్నంతలో వస్త్రాలు, దక్షిణ, నేతితో నింపి రాగి పాత్రతో ఇతరులకు దానం చేయవలెనని, ఇలా చేయలేని వారు మహాన్యాస పూర్వక ఏకాదశ పూర్వక రుద్రాభిషేకం చేయించినా గ్రహణ శాంతి కలుగుతుందన్నారు..ఈ గ్రహణ గోచారం ధనుస్సు, మకరం, వృషభం, సింహం రాశుల వారికి శుభఫలమని, కుంభం, మేషం, మిధునం, కన్య రాశుల వారికి మధ్య ఫలమని, తులా, వృశ్చికం, మీనం, కర్కాటకం రాశుల వారికి అధమ ఫలంగా ఉంటుందని జ్యోతిష్య శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు..

**పెనుమార్పులు:** ఈ గ్రహణం సంభవిస్తున్నందున కొన్ని చోట్ల ఇబ్బందులు తలెత్తవచ్చు.. ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడనున్నాయి.. పశ్చిమ దేశాల్లో యుద్ధ వాతావరణం, బంగాళఖాతంలో అల్పపీడనాలు రావడం, పరిపాలన స్తంభన, రాజకీయ పార్టీల అలజడులులాంటివి ఈ గ్రహణ ప్రభావంగా పరిశీలకులు భవిష్య విశ్లేషణ చేస్తున్నారు.. ఇటివంటి గ్రహణం మళ్లీ 2025 మార్చి 29వ తేదిన రానున్నట్లు, కానీ దానిని మనం చూడలేమని, తిరిగి 2032 డిసెంబరు 31న ఏర్పడే పాక్షిక సూర్యగ్రహణం మాత్రం కనిపిస్తుందని వివరిస్తున్నారు.. ఈ ప్రభావం వల్ల సూర్యుడు భూమి మధ్యలోకి చంద్రుడు వస్తున్న అద్భుత దృశ్యాన్ని వీక్షించడానికి కోల్‌కత్తాలోని బిర్లా ప్లానిటోరియం, హైదరాబాద్‌లోని బిర్లా మందిర్ నక్షత్రశాలలు యందు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలుస్తోంది..

# అధిక ధరలకు టపాసుల విక్రయాలు

**- అధికారులు మాముళ్ళ మత్తులో**
**- ట్రేడ్ లైసెన్సులు చెల్లించకుండా మున్సిపాలిటికి భారీగా గండి**





**నంద్యాల, అక్టోబర్ 23, ప్రభాతవార్త:**

దీపావళి పండుగ అంటే చిన్నా పెద్ద అందరికి సంబరంతో కూడుకున్న పండుగ. నంద్యాల పట్టణంలో దీపావళి పండుగ అంటే కొంత మంది నాయకులకు ఆదాయంతో కూడుకున్న పండుగగా చెబుతారు. నంద్యాల మున్సిపాలిటి పరిధిలో ఓ నాయకుడు ఒక్కొక్క దుకాణానికి రూ.32 వేలు వసూలు చేశారని అరోపణలు వినిపిస్తున్నాయి. పట్టణంలో 85 దుకాణాలకు దరఖాస్తుచేసుకోగా అందులో కొందరికి మాత్రమే అనుమతులు ఇవ్వడం విశేషం. అనుమతులు రాకముందే దుకాణాలకు టోకన్లు మంజూరు చేశారని అరోపణలు న్నాయి. దుకాణాలు నాశిరకంగా నిర్మించడం పలు విమర్శలకు దారీతిసింది. తూతూమంత్రంగా నిర్మించిన షెడ్డులు నాశిరకంగా ఇనుపరేకులతో ఏర్పాటు చేయడంతో ప్రమాదాలు జరిగే సంఘటనలు అధికంగా ఉన్నాయని అరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులు మాముళ్ళ మత్తులో జోగుతూ దుకాణాల నిర్వహణపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విడ్డూరం అన్నారు. డిగ్రీ కళాశాలను అనుకొని షెడ్డును నిర్మించడంతో ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే కళాశాలల్లో ఉన్న లక్షల విలువైన గ్రంధాలయ పుస్తకాలకు ప్రమాదం వాటిల్లే అవశ్యకత ఉందని విద్యార్థి సంఘాలు ఈప్రాంతం నుంచి తీసివేయాలని అధికారులకు వినతిపత్రాలు ఇచ్చారు. అయినా అధికారులు అక్కడే షెడ్డులను ఏర్పాటు చేశారు. నిబంధనల మేరకు మున్సిపాలిటికి చలాన, ఫైర్ సర్టిఫికెట్, పోలీసులు అనుమతి, పట్టణ ప్రణాళిక అనుమతులు అవసరం వీటన్నింటిని మేనేజ్ చేయడానికి కొందరు గ్రూపుగా ఏర్పడి అధిక పైసలు వసూలు చేశారని అరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లా ఎస్పీ ఆదివారం కళాశాల ప్రాంగణంలో ఉన్న షెడ్డులను పరిశీలించారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండాచూడాలని అక్కడున్న దుకాణా యజమానులను అదేశించారు. నిషేధిత రసాయనాలతో కూడిన టపాసులు అమ్మకూడదని ఆయన దుకాణాదారులను అదేశించారు.

## తూతూ.. మంత్రంగా సాగిన సామాజిక తనిఖీ..!

**- రూ.14 కోట్ల పనులో అవినీతి కేవలం రూ.40 వేలే జరిగిందని తేల్చిన అధికారులు**

**కౌతాళం, అక్టోబర్23, ప్రభాతవార్త :**

కౌతాళంలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం చేపట్టిన సామాజిక తనిఖీ తూతూ మంత్రంగా సాగింది. ఈ కార్యక్రమంలో పి.డి. అమరనాథ్‌రెడ్డి, ఏపీడీ సలీంబాషా, జిల్లా విజిలెన్స్ అధికారి సిద్ధలింగమూర్తి, ఎస్ఆర్‌సీ మూర్తి, ఎంపీడీఓ జగన్‌మోహన్ రెడ్డి, ఏపీఓ జుబేర్‌లు పాల్గొన్నారు. గతేడాది చేపట్టిన ఉపాధిహామీ పథకం పులపై సామాజిక తనిఖీ చేపట్టారు. మండలంలో రూ.14 కోట్లు పని చేపడితే కేవలం రూ.40 వేలు అవినీతి జరిగినట్లు చూపించారు. కానీ నిబంధనల ప్రకారం గ్రామాల్లో ఇంటికి వెళ్లి వెలుగు ఉపాధిహామీ కూలీని విచారించాలి. గ్రామాల్లో గ్రామసభ ఏర్పాటు చేసి ఉపాధి హామీ అవినీతి పట్ల విచారణ జరిపించాలి. ఇలాంటివి ఏమీ జరగకుండా నామ మాత్రంగా గ్రామసభ నిర్వహించారు. దీంతో గ్రామాల్లో అవినీతి వెలుగులోకి రాకుండా పోయింది. మండల కార్యాలయంలో సామాజిక విచారణ అంతంత మాత్రంగా జరిగింది. జిల్లా పీడీ అమరనాథ రెడ్డిని ఈ విషయంపై వివరణ కోరగా సమాధానం చెప్పకుండా జవాబు దాటేశారు.

**- రూ.14 కోట్లు పనుల్లో రూ.40 వేలే అవినీతినా..?**

రూ.14 కోట్లు ఖర్చు పెట్టి మండలంలో జరిగిన పనులకు సరైన దర్యాప్తు జరగలేదు. ఇంటింటికి వెళ్లి సర్వే చేస్తే ఇంకా అవినీతి వెలుగు చూసే ఆస్కారం ఉంది. జిల్లా యంత్రాంగం స్పందించి మరోసారి సామాజిక తనిఖీ చేపడితే ఇంకా అవినీతి అక్రమాలు బయటపడే అవకాశం ఉంది. రూ.14 కోట్లు పనులు జరగగా, అందులో రూ.40 వేలు మాత్రమే అవినీతి జరిగినట్లు, డబ్బులురికవరీ అయినట్లు తెలపడం విడ్డూరంగా ఉంది. ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. పూర్తిస్థాయిలోవిచారణ చేపట్టాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.



## బాలకార్మిక పాఠశాల లేకున్నా..
# నిధులు స్వాహా..!?

**- జిల్లా కలెక్టర్లను తప్పుదోవ పట్టించిన వైనం**
**- మాకు సంబంధం లేదంటూ అధికారులు ఒకరిపై ఒకరు**
**- నీకు సగం నాకు సగం పేరుతో లక్షల రూపాయల.. ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం**



నంద్యాల, అక్టోబర్ 23, ప్రభాతవార్త: బడిబయట గల పిల్లల కోసం బాలకార్మిక పునరావాస పాఠశాలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేస్తే వాటిని కొందరు దుర్వినియోగం చేసి లక్షల రూపాయలు కాజేసిన వైనం వెలుగులోకి వచ్చింది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 4 బాలకార్మిక పాఠశాలలు పనిచేస్తున్నట్లు రికార్డుల్లో ఉన్నాయి. నంద్యాల్లోని రెండు పాఠశాలలున్నట్లు తప్పు రికార్డులు చూపించి లక్షల రూపాయల ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం అయినట్లు అరోపణలు వినిపిస్తున్నాయి. ఒక పాఠశాల రెగ్యులర్‌గా నడుస్తుండగా వాటికి అన్‌లైన్‌లో యూడైస్ కోడ్ ఉండగా వాటికి మధ్యాహ్నభోజన పథకానికి సంబంధించిన బియ్యాన్ని కూడ ప్రభుత్వం సరఫరా చేస్తుంది. సుద్దుల పేటలో ఉన్న బాలకార్మిక పాఠశాల అన్‌లైన్‌లో లేనప్పటికి పిల్లలున్నారని చూపించి నిధులు స్వాహాచేశారనే అరోపణలున్నాయి. నంద్యాల ఎంఇఓ బ్రహ్మంను, లేబర్ అధికారి బషీరున్నిసా బేగం, డిఆర్‌డిఎ పిడిలు శ్రీధర్, శ్రీధర్‌రెడ్డిలు ఫీల్డ్ అఫీసర్ ఎస్వీ వెంకట రంగారెడ్డిని ప్రభాతవార్త వివరణ అడగ్గా ఒకరిపై ఒకరు మాకు సంబంధం లేదంటూ వివరణ ఇచ్చారు. ఏవరికి వారు సంబంధం లేనప్పుడు ఆ పాఠశాలకు నిధులు ఎలా వచ్చాయి? ఆ నిధులు ఎలా దుర్వినియోగం అయ్యాయి? 2019 నుంచి 2021 మార్చి వరకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది ఆ నిధులు ఎక్కడికి వెళ్లాయి? తరువాత 2021 ఏప్రిల్ నెల నుంచి 2021 అక్టోబరు వరకు ఆ పాఠశాల నడిపినట్లుగా ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేస్తు ఆర్‌సినం.సిఎల్/2/2021 మేరకు ఉత్తర్వులు జారీచేశారు. ఎంఇఓ బ్రహ్మంను వివరణ అడగ్గా అన్‌లైన్‌లో ఆ పాఠశాల లేదు కాబట్టి మూసివేశామని చెప్పారు. ఫీల్డ్ అఫీసర్ ఎస్వీ రంగారెడ్డిని వివరణ అడగ్గా మండల విద్యాశాఖాధికారికి సంబంధం అని మాకు ఎలాంటి పాత్ర లేదని ఆ స్కూల్ మూసివేశారని తెలిపారు. డిఆర్‌డిఎ పిడిలను అడగ్గా నంద్యాలకు సంబంధం అంటూ ఒకరిపై ఒకరు తప్పించుకుంటూ నిధులు మంజూరు చేయడం గమనార్హం లేబర్ అధికారులు మాకు ఎలాంటి సంబంధం లేదని చెప్పడి విశేషం. 2021 ఏప్రిల్ నుంచి 2021 అక్టోబరు వరకు నిధులు మంజూరు కోసం జిల్లా కలెక్టరు కార్యాలయంలో ఫైలు నిధుల కోసం వేచి ఉంది. దీనిపై కలెక్టరు విచారణ చేసి దుర్వినియోగం అయిన నిధులను ఆర్ఆర్‌యాక్టు కింద రికవరీచేసి ప్రభుత్వానికి జమచేయాలని ప్రజలు కోరుతున్నారు.

# నిషేదిత రసాయనాలతో బాణసంచా విక్రయిస్తే కఠిన చర్యలు..



**నంద్యాల, అక్టోబర్ 23, ప్రభాతవార్త:**

జిల్లాలో నిషేధిత రసాయనాలతో సాధ్యమైనంత వరకు కాలుష్య రహిత టపాసులను కాల్చే సమయంలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నంద్యాల పట్టణంలో డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన టపాసుల దుకాణాలను పరిశీలించారు. జిల్లాలో తాత్కాలిక బాణసంచా విక్రయాలకు అనుమతులు పొందినవారంతా నిర్ణిత ప్రాంతంలోనే విక్రయాలు జరపాలన్నారు. ప్రభుత్వ అదేశాలు ఉల్లంఘించి ఏవరైనా జనవాస స్థలాల్లో విక్రయాలు జరిపినా అనుమతులు లేకుండా దుకాణాలు పెట్టిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటం అడాలని చూస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టపాసులు విక్రయించే షాపుల మధ్య దూరం కచ్చింగా పాటించాలన్నారు. బాణసంచాకాల్చేవారు, దీపాలు వెలిగించే వారు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పండుగను జిల్లా వ్యాప్తంగా ఉత్సాహంగా జరుపుకోవడానికి సన్నద్ధమవుతున్నారని భద్రత ఏర్పాట్లపై ప్రజలు తగిన జాగ్రత్తలతో పండుగ జరుపుకోవాలని పేర్కొన్నారు. నిబంధనలు అతిక్రమించి టపాకాయలు విక్రయించినా నిల్వ ఉంచినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. గ్రీన్‌కాకర్స్ ముసుగులో నిషేదిత రసాయనాలతో తయారైన బాణసంచాల బాక్సులపై లెబుల్స్‌ను మార్చి విక్రయించినా చట్ట ప్రకారం చర్యలుంటాయన్నారు. టపాసుల దుకాణాల్లో ముందు జాగ్రత్తగా నీరు, ఇసుక ఉంచుకోవాలన్నారు. అసుపత్రుల వద్ద వీధుల్లో సంచరించే సమయాల్లో బాణసంచా కాల్చరాదన్నారు. గాజు సీసాలు, ఇనుప రేకులతో కలిగిన డబ్బాలలో కాల్చడం ప్రమాదకరం. ప్రథమచికిత్సకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. నిబంధనలకు లోబడి బాణసంచాలు విక్రయించాలన్నారు. ఈసందర్భంగా దీపావళి పండుగను జిల్లా ప్రజలు ఘనంగా, ఆనందంగా జరుపుకోవాలని ఆయన అశాభావం వ్యక్తం చేశారు. ఎస్పీతో పాటు డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డి, ఫైర్ అధికారి యోగశ్వర్‌రెడ్డి, జిల్లా అధికారులు, తహాశీల్దార్, యుగంధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బండిఆత్మకూరులో రోడ్డు ప్రమాదం

2లో






# చైతన్య దీప్తుల శోభావళి.. దీపావళి..!

(మొదటి పేజీ తరువాయి)

అందుకే చీకటిని తోలుతూ వెలుగులు తెచ్చే పండుగ.., విజాయనికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటారు.. ఒక్క మాటలో చెప్పాలంటే..మన సంస్కృతి సంప్రదాయాలకు సజీవ సాక్ష్యాలు మన పండుగలు..వాటిలో ఆనంద ఉత్సాహాలతో జాతి, కుల, మత, వర్గ విభేదాలను విస్మరించి సమైక్యంగా జరుపుకునే పండుగే దివ్వె దీప్తుల దీపావళి..జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళి..ఈ పండుగ ప్రతియేటా అశ్వయుజ అమావాస్య రోజున వస్తుంది. దీపాల పండుగకు ముందు రోజు అశ్వయుజ బహుళ చతుర్థశి..దీన్ని నరక చతుర్ధశిగా జరుపుకుంటారు.. ఇక మూడో రోజు బలి పాడ్యమి. ఇది దేశంలోని కొన్ని ప్రాంతాలలో మాత్రమే జరుపుకుంటారు.. మొదటి, రెండు రోజులు మాత్రం దేశవ్యాప్తంగా దీపావళి పండుగ నిర్వహిస్తారు.. దీపజ్యోతిని పరబ్రహ్మ స్వరూపంగా మనోవికాసానికి, ఆనందానికి, నవ్వులకు, సద్గుణ సంపత్తికి నిదర్శనంగా భావిస్తారు"..

**నరక చతుర్ధశి..దీపావళి:**

దీపావళి పండుగను ఎందుకు జరుపుకుంటాన డానికి అనేక కథలు ప్రచారంలో ఉన్నాయి.. అందులో ప్రధానమైనవి.. 'నరకవధ...'బలి చక్రవర్తి రాజ్యదానం'..శ్రీరాముడు రావణ సంహారానంతరం అయోధ్యకు తిరిగి వచ్చి భరతునితో సమావేశమవటం వీటిని పురస్కరించుకుని పండుగ ప్రాధాన్యత సంతరించుకుంది... కాగా విక్రమార్క చక్రవర్తి కథ తప్ప మరి ఏది వ్రత గ్రంధములలోనూ, ధర్మశాస్త్ర గ్రంధాలలోను కనిపించదు..ధర్మసింధు వంటి అన్ని గ్రంధంల లోను బలి చక్రవర్తి కథ మాత్రమే వివరింపబడింది.. నేడు దీపావళి అనగానే మనకు గుర్తువచ్చే బాణాసంచ కాల్పులకు ఆచారమైన నరకాసుర వధ అభిప్రాయం.. ఇందులో జ్యోతిశాస్త్ర సంబంధమగు రహస్యం ఇమిడి ఉన్నదని కొందరి అభిప్రాయం.. ఏదైతేనేమి ఓ మంచి సందేశాన్ని ఇచ్చే, మన సంప్రదాయానికి అద్దం పట్టే పండుగ దీపావళి..

**నరకాసురవధ..నరకచతుర్థి:**

దీనికి ఓ పూరాణ గాధ ఉంది..ఇది కాస్తా పురాణాల ప్రకారం చూస్తే..విష్ణు ద్వేషి అయిన హిరణ్యాక్షుడనే రాక్షసుడు భూదేవిని అపహరించి సముద్రంలో దాక్కున్నాడు..విష్ణుమూర్తి వరాహ అవతారం ధరించి సముద్రమున ప్రవేశించి ఆ రాక్షసుడిని చంపి, భూమిని మరల పైకి తీసుకువస్తాడు..ఆ సమయంలో వరాహ అవతారములో నున్న విష్ణువు వలన భూదేవి గర్భం దాల్చుతుంది..విష్ణువు తాను త్రేతాయుగమున రామావతారమున రావణ సంహారం చేసిన పిమ్మట నీవు శిశువును ప్రసవింపగలవని భూదేవికి వివరిస్తాడు.. త్రేతాయుగమున జనక మహారాజుకు సీతాదేవి భూమి నుండి దొరికినప్పుడు, భూదేవి జనకుని వద్ద తనకొక ఉపకారం చేయవలెనని ప్రమాణం చేయించుకుంటుంది..ఆ ఇచ్చిన మాట ప్రకారం జనకుడు రావణ వధానంతరం జన్మించిన భూదేవి కుమారుని పెంచి, నరకుడని పేరు పెట్టి విద్యా బుద్ధులు నేర్పిస్తాడు.. నరకుడికి పదహారు ఏళ్ల వచ్చి నప్పుడు భూదేవి అతనిని గంగాతీరంకు తీసుకెళ్లి అక్కడ అతని జన్మ వృత్తాంతాన్ని వివరిస్తుంది.. విష్ణుమూర్తి ప్రత్యక్షమై శక్తి ఆయుధాన్ని, దివ్య రథమును అనుగ్రహించి కామరూప దేశంను పాలించుకోమని చెపుతారు..దీంతో నరకుడు ఆ ప్రాంతాన్ని చాలా ఏళ్లుగా పరిపాలిస్తాడు.. ఇక ద్వాపర యుగంలో నరకుడికి బాణుడు అనే రాక్షసుడితో స్నేహం ఏర్పడి ఆ ప్రభావంతో లోకానికి హాని కలిగించే వాడిగా తయారవుతాడు.. ఎన్నో దుష్కార్యాలకు పాల్పడుతాడు. అంతేకాక ఒకసారి వశిష్ట మహర్షిని కామాఖ్యాదేవి ఆలయానికి వెళ్లకుండ ఆలయ తలుపులు మూయిస్తాడు..దీంతో కోపగించిన వశిష్ట మహర్షి నీవు గర్వంతో మితిమీరి పోతున్నావు..నీ జన్మదాత చేతనే మరణిస్తావని శపిస్తాడు.. దీంతో ఆ శాపానికి భయపడి నరకుడు బ్రహ్మను గూర్చి తపస్సు చేసి దేవతలు, రాక్షసుల నుండి ఏలాంటి మరణం లేకుండా వరం పొందుతాడు..ఈ వర గర్వంతో తన కుమారులతో పాటు సేనానులతో కలసి ఇంద్రాది దేతలను జయిస్తాడు.. రుషులను బాధించడంతో పాటు పదహారువేల రాజ్య కన్యలను చెరపట్టుతాడు.. ఇక నరకుడి బాధలు భరించలేక ఇంద్రాది దేవతలు ద్వాపర యుగమున విష్ణుమూర్తి అవతారంలో ఉన్న శ్రీ కృష్ణుడిని ప్రార్థించి రక్షించాలని కోరుతారు..దీంతో నరకుడిపై యుద్ధం చేసేందుకు శ్రీ కృష్ణుడు కామరూప దేశానికి వెళ్తాడు..శ్రీ కృష్ణుడితో పాటు సత్యభామాదేవి కూడా రణ రంగానికి వస్తుంది..ఇక ఇరువురి మద్య ఘోర యుద్ధం జరుగుతుంది.. నరకుడి ఆయుధ భ్రమకు శ్రీ కృష్ణుడు కాస్తా మూర్చపోతాడు..దీంతో ఆగ్రహించిన సత్యభామా నరకుడిని సంహారిస్తుంది..ఆశ్వయుజ కృష్ణ చతుర్ధశి నాటి రాత్రి రెండు జాములకు నరకాసుర సంహారం జరగడంతో, నరకుని పీడ వదిలిందని ఆనంద పరవశులైన భూలోక వాసులు ఆ మిగిలిన రాత్రి భాగంలో, మరుసటి దినమున దీపాలు అమర్చి పండుగగా జరుపుకున్నారు..ఆ రెండు రోజులు నరక చతుర్ధశి, దీపావళి అమావాస్యలుగా ప్రసిద్ది పొందాయి.. ఈ రెండు రోజులు ప్రజలు ప్రతియేటా పండుగ చేసుకుంటున్నారు..

**లక్ష్మీపూజ విశిష్టత:**

మహిళామణులంతా అశ్వీయుజ బహుళ చతుర్ధశి నుండి కార్తీక మాసమంతా సంధ్యా సమయంలో దీపాలను వెలిస్తారు.. చివరకు ఈ దీపాలను ముత్తయిదువులు కార్తీక పౌర్ణమికి సముద్ర స్నానం చేసి జీవనదులలో వదులుతారు. ఇవి సౌభాగ్యానికి, సౌశీల్యానికి, సౌజన్యానికి ప్రతీకలుగా భావిస్తారు.. పైగా ఈ దీపావళి శరదృతువులో రావడం ఓ విశేషం. ఈ రుతువులో వాతావరణం చాలా చల్లగా ఆహ్లాదకరంగా ఉండడంతో పాటు మంచు కురుస్తూ ఉంటుంది..అందుకే దీపాల పండుగ అయిన దీపావళి రోజున మహాలక్ష్మి పూజను జరుపుకోవాడానికి ఓ విశిష్టత ఉంది..పూర్వం దుర్వాస మహర్షి ఒకసారి దేవేంద్రుని ఆతిధ్యానికి సంతసించి ఒక మహిమాన్వితమైన హారాన్ని ప్రసాదించాడు.. ఇంద్రుడు దానిని తిరస్కర భావంతో తన వద్దనున్న ఐరావతం అనే ఏనుగు మెడలో వేస్తాడు..అయితే అది ఈ హారాన్ని కాలుతో తొక్కేస్తుంది..అది చూచిన దుర్వాస మహర్షి ఆగ్రహించి దేవేంద్రుని శపిస్తాడు..ఈ కారణంగా దేవేంద్రుడు రాజ్యంను కోల్పోతాడు, వెంటనే శ్రీహరిని ప్రార్థిస్తాడు. ఈయన పరిస్థితిని గమనించిన శ్రీ మహావిష్ణువు దేవేంద్రుని ఒక జ్యోతి వెలిగించి దానిని శ్రీ మహాలక్ష్మి స్వరూపంగా తలచి పూజించమని సూచిస్తాడు..దానిని పాటించిన దేవేంద్రుడు లక్ష్మిదేవి అనుగ్రహంతో తిరిగి త్రిలోకాధిపత్యాన్ని సర్వ సంపదలు పొందాడని పురాణాలు చెబుతున్నాయి..శ్రీహరి చెంతనే ఉన్న లక్ష్మిదేవిని ఇంద్రుడు చూసి తల్లీ..నీవు కేవలం శ్రీహరి చెంతనే ఉండటం న్యాయమా నీభక్తులను కరుణించవా అని కోరడంతో లక్ష్మిదేవిని త్రికరణశుద్ధిగా ఆరాధించే భక్తులకు వారివారి అభీష్టాల మేరకు విజయాన్ని కోరే వారికి విజయలక్ష్మిగా, విద్యార్థులు ఆరాధిస్తే విద్యాలక్ష్మిగా, ఐశ్వర్యాన్ని కోరి ఆరాధించేవారికి ధనలక్ష్మిగా, వారి సమస్త కోరికలు నెరవేర్చే వరలక్ష్మిగా ప్రసన్నమవుతానని చెప్పడం జరిగింది..అందుచేత దీపావళి రోజున మహాలక్ష్మిని పూజించే వారికి సర్వసంపదలు చేకూరుతాయని విశ్వాసం..

**లక్ష్మి..సరస్వతి..దుర్గ :** సత్యం..శివం..సుందరం.. పంచభూతాలలో ప్రధానమైనది 'అగ్ని' ఈ అగ్ని ప్రాణకోటి మనుగడకు ఉపకరించే తేజస్సు, ఆహారాన్ని ఐహికంగాను, విజ్ఞాన ధర్మగరిమను ఆధ్యాత్మికంగా ప్రసాదిస్తుంది..ఈ దీపాల వెలిగింపు ద్వారా మూడు రంగులు ప్రధానంగా మనకు గోచరమవుతాయి..నీలము, పసుపు, తెలుపు ఈ మూడు రంగులు మానవ మనుగడకు ఆవశ్యకమైన రజస్తమోగుణాల సమ్మేళనంగా ఆర్యులు చెబుతుంటారు.. ఈ మూడు రంగులు జగతిని పాలించే లక్ష్మి, సరస్వతి, దుర్గలుగా భావిస్తారట.. అంతేకాక సత్యం, శివం, సుందరం అని దీప ప్రజ్వాలన ద్వారా త్రిజగన్మాతలను ఆరాధించినట్లు మానవులకు విజ్ఞానం, వివేకం, వినయాలకు సంకేతమని సందేశాత్మకంగా గైకొంటారు..ఆశ్వయుజ మాసంలో వచ్చే బహుళ చతుర్ధశి, అమావాస్యలు పరమ పవిత్ర పర్వదినాలు..భక్తి విశ్వాసాలతో, ఆనందోత్సాహాలతో దేశమంతా పిల్లలు, పెద్దలు అందరు కలసి జరుపుకునే పండగ రోజులివి..పండుగ రోజుల్లో సాయంత్రం దీపాలు వెలిగించి, ముందుగా పిల్లలు దక్షణ దిశగా నిలబడి దీపం వెలిగిస్తారు.. ఈ దీపం పితృదేవతలకు దారి చూపుతుందని శాస్త్రాలు చెబుతున్నాయి..ఆ దీపం వెలిగించిన తరువాత కాళ్ల కడుకుని ఇంటిలోపలకి వెళ్లి తీపి పదార్థాలు తింటారు..అటు తరువాత పూజా గృహంలో నువ్వుల నూనెతో ప్రమిదలు వెలిగించి దీపలక్ష్మికి నమస్కరించి కలశంపై లక్ష్మిదేవిని పెట్టి పూజిస్తారు..పూజ అనంతరం అందరూ ఉత్సాహంగా బాణాసంచా కాల్చడానికి సంసిద్దులవుతారు. చిచ్చుబుడ్లు, విష్ణుచక్రాలు, భూచక్రాలు, మతాబులు, కాకరపువ్వోత్తులు, కళ్ల మిరమిట్లు గొలుపుతుంటే మరో ప్రక్క సీమటపాకాయల ధాం..ధాం...ధమ ధ్వనులతో పరిసరాలు మ్రోగుతుంటాయి..

**వెలుగుల పూదోట:**

అమావాస్య చిమ్మ చీకట్లను పారదోలుతూ..
నేల తల్లిపై వెలుగు పూదోటలు విరబూస్తూ..
అందరి జీవితాల్లో కాంతులు నింపుతూ..
వినీలాకాశంలో వెలుగుల పండుగ..
తారాజువ్వల మెరుపు రవ్వల నడుమ..
కాకరపువొత్తుల మిరుమిట్లు..చిచ్చుబుడ్ల కాంతులు.. రివ్వురివ్వుమంటూ గిర్రున తిరిగే భూచక్రాలు.. మనుషుల బాధలను మతాబులతో మసిచేసే దివ్వల పండుగకు ఊరూ వాడా ముస్తాబైంది..

## బండిఆత్మకూరులో రోడ్డు ప్రమాదం

**– కారు – లారీ ఢీ.. – పాపకు గాయాలు**

**బండిఆత్మకూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త:** నంద్యాల–ఆత్మకూరు ప్రధాన రహదారిపై బండిఆత్మకూరు సబ్‌స్టేషన్ సమీపంలో నంద్యాల నుంచి ఆత్మకూరు వెళ్తున్న లారీని అదేమార్గంలో వస్తున్న కారు వెనుకాల వచ్చి ఢీకొంది. నూతనంగా వేసిన రోడ్డు గుంతలమయం కావడంతో లారీని నిదానంగా నడుపుతూ ప్రయాణించాడు. వెనుకాల వచ్చిన కారు లారీ కిందికి దూసుకెళ్లింది. ప్రమాదం జరిగిన వెంటనే కారులోని బెలున్స్ ఓపెన్‌కావడంతో ఏవరికి ఎటువంటి ప్రాణపాయ స్థితిలేదు. తొమ్మిది సంవత్సరాల పాపకుగాయాలు అయ్యాయి.108 వాహనంలో పాపను నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. నూతనంగా వేసిన రోడ్డు పాడవడంతో ప్రయాణం కష్టంగా ఉందని వాహనదారులు తెలిపారు. అధికారులుస్పందించి గుతంతలమయం అయిన రోడ్డునుసరి చేయాలని కోరారు.

## కారు-ఆర్టీసీ బస్సు ఢీ..




**మిడుతూరు, అక్టోబర్23, ప్రభాతవార్త ;** మండలంలోని రోళ్లపాడు గ్రామ పరిధిలోని అటవీ సంరక్షణ కేంద్రం మలుపు వద్ద కారు–ఆర్టీసీ బస్సు ఢీకొన్నాయి. రెండు వాహనాలు ఎదురెదురుగా వస్తూ మలుపు వద్ద ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో వాహనాలు దెబ్బతిన్నాయి. అందులో ప్రయాణిస్తున్న వ్యక్తులకు ప్రమాదం జరగలేదని తెలిసింది. రహదారిపై రెండు వాహనాలు నిలిచిపోవడంతో ట్రాఫిక్ జామ్ అయ్యింది. సంటన స్థలాన్ని పోలీసులు పరిశీలించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ఆదోనిటౌన్, అక్టోబర్23, ప్రభాతవార్త ;** పట్టణంలోని నెహ్రూ మెమోరియల్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో 1987–88 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు ఆదివారం 'పూర్వ విద్యార్థుల సమ్మేళనం' నిర్వహించారు. ఆ పాఠశాలను వేదికగా చేసుకుని ఎక్కడో స్థిరపడిన పూర్వ విద్యార్థులు కలుసుకుని వారి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ముందుగా అప్పటి ఉపాధ్యాయులు అయిన విక్టోబన్న, రామక్రిష్ణశర్మ, నారాయణ, ప్రస్తుత పాఠశాల హెచ్ఎం అలీంసిద్ధిఖీలను శాలువాలు వేసి ఘనంగా పూలమాలలు వేసి సన్మానించారు. పూర్వపు విద్యార్థులు వారి ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా పూర్వపు ఉపాధ్యాయులు మాట్లాడుతూ తాము ఎందరినో విద్యార్థులకు చదువు చెప్పి ఉన్నతశిఖరాలవైపు వెళ్లేలా ప్రోత్సహించామన్నారు. నేడు పూర్వపు విద్యార్థులు పాఠశాలను, చదువులు చెప్పిన ఉపాధ్యాయులను గుర్తు పెట్టుకొని సన్మానించడం ఉపాధ్యాయ వృత్తికి ఎంతో గౌరవం వచ్చిందన్నారు. అనంతరం పూర్వపు విద్యార్థులు ఆ పాఠశాల తరగతి గదులను కలియతిరిగారు. ఆ పాఠశాలకు లైబ్రేరీలో పుస్తకాలు దాచి పెట్టేందుకు రూ.10 వేలు విలువ చేసే బీరువాను పాఠశాల హెచ్ఎంకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు తిక్కస్వామి, ఈరన్న, మురళి, వగ్గా వెంకటేష్, గోపీ, రాజశేఖర్‌రెడ్డి, ప్రకాష్, ప్రేమ్‌కుమార్, శారదాదేవి, రత్నమ్మ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఆవాజ్ కమిటీ ఎన్నిక

**పత్తికొండ, అక్టోబరు 23, ప్రభాతవార్త :** పట్టణంలోని కామ్రేడ్ ఈశ్వర్‌రెడ్డి భవనం నందు ఆవాజ్ కమిటీ ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు దస్తగిరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రంగారెడ్డి మరియు ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు కాశన్న,సిఐటియు మండల అధ్యక్షులు అడ్వకేట్ కాశీంలు మాట్లాడుతూ మైనార్టీ ముస్లిం హక్కులకై ఆవాజ్ కమిటీ పోరాటం చేస్తుందన్నారు. బిజెపి ముస్లిం మైనార్టీలపై అరాచక దాడులకు కొనసాగిస్తున్న తీరును ఎండగట్టాలని, బిజెపి ప్రభుత్వం చూపిస్తున్న మతోన్మాదంపై ముస్లిం మైనార్టీలందరు ఏకం కావాలని వారి హక్కులకై పోరాడే విధంగా ఆవాజ్ కమిటీ కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం ఆవాజ్ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా తాజ్ మహమ్మద్,కార్యదర్శిగా బాబా ఫకృద్దీన్,ఉపాధ్యక్షులు,సహాయ కార్యదర్శులుగా కె హుసేన్‌సాబ్,జాకీర్ హుస్సేన్,షేక్షావలి,రసూల్ ఖాదర్ తదితరులను కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి నాయకులు రమేష్,సిఐటియు నాయకులు మధుబాబు, వ్యకాస నాయకులు నరసన్న,ఎస్ఎఫ్ఐ నాయకులు మధులు పాల్గొన్నారు.

## మనహక్కులు సాధించుకోవాలంటే కత్తిని శాసన మండలికి పంపాలి



**నంద్యాల విద్య, అక్టోబర్ 23, ప్రభాతవార్త:** ఉద్యమ చరిత్ర ఉపాధ్యాయుల సమస్యల పట్ల అవగాహన కల్గిన నాయకులను శాసన మండలికి పంపినప్పుడే మన హక్కులను సాధించుకున్నవారం అవుతామని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయు) రాష్ట్ర సహాధ్యక్షులు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు గోపాలకృష్ణులు పేర్కొన్నారు. ఆదివారం ఎస్టీయు భవన్‌లో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అజాం బేగ్, మౌలాలిల అధ్యక్షతన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థులుగా కత్తి నరసింహారెడ్డి, పోతుల నాగరాజుల ఎన్నికల కార్యక్రమంకు ప్రత్యేకంగా అందరికి అవగాహన కల్గించే కార్యక్రమాన్ని ఏరాపటు చేశామన్నారు. సోమవారం వివేకానంద అడిటోరియంలో ఎమ్మెల్సీ ఎన్నికల సమన్వయ కమిటీ సమావేశం నిరవ్హిస్తున్నామనారు. ఎస్టీయు, యూటిఎఫ్, ఆర్‌యుటియు, ఉపాధ్యాయ సంఘాల సభ్యులు సిపిఐ, సిపిఎం ప్రజా సంఘాల నాయకులు అనుబంధ విద్యార్థి సంఘాల నాయకులు నంద్యాల జిల్లాలో పనిచేసే ఉపాధ్యాయుని ఉపాధ్యాయులందరు అధిక సంఖ్యలో హాజరుకావాలని వారు కోరారు. వారి గెలుపు ఉపాధ్యాయులకు, పట్టభద్రులకు ఎంతో మేలు చేస్తుందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్యాలయ ఇన్‌చార్జీ లగిశెట్టి సుబ్బయ్య, జడ్పీ హైస్కూల్ హెచ్ఎంలు గంగుల శ్రీనివాసరెడ్డి, తిరుపతయ్య, సోమశేఖర్‌తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బుడగజంగాల హాస్టళ్లను పరిశీలించిన రాష్ట్ర బుడగజంగాల అధ్యక్షులు



నంద్యాల హాస్పటల్, అక్టోబర్ 23, ప్రభాతవార్త: నంద్యాల జిల్లా నిర్వహించబడుచున్న బుడగజంగాల హాస్టల్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బేడ బుడగజంగాల అధ్యక్షులు తూర్పునాటి మనోహార్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బేడ బుడగజంగాలకు ప్రత్యేక హాస్టళ్ళను మంజూరు చేశారు. ఈహాస్టళ్ళ నందు బుడగజంగాల పిల్లలు మాత్రమే ఉండాలన్నారు. వీరి యొక్క జీవన విధానం బడికి దూరంగా ఉండడం, బిక్షాటన చేయడం, వీధుల్లో తిరగడం బడివైపు వెళ్లె పిల్లలు కాదన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈయొక్క హాస్టళ్ళ నందు సుమారు 100 మంది విద్యార్థులకు అవకాశం ఉన్నట్లు నిర్వాహకులు తెలిపారు. కానీ ఈమధ్య కాలంలో ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 14 హాస్టళ్ళకు ఒక్కొక్క హాస్టల్‌లో 70 మందికే కుదించడం చాలబాధకరం అన్నారు. మా బేడ బుడగజంగాల కొరకు నిర్వహించబడుతున్న ప్రత్యేక హాస్టల్ అయినందు వల్ల 100 మంది విద్యార్థులను చేర్చుకోవడానికి జిల్లా అధికారుల చొరవతో రాష్ట్ర ప్రభుత్వం 100 మందికి చేర్చుకునేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో నిరసనలు తెలియజేయాల్సి ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో నంద్యాల డివిజన్ బేడబుడగ జంగాల అధ్యక్షులు శిరసాల జమ్మన్న, మోతే మౌలాలి, హాస్టల్ నిర్వాహకులు సుబ్బరాయుడు, రాజేశ్వరమ్మ, జ్యోతి, నాగలక్ష్మి, ఎన్ఐపి రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ శాశ్వత కరువు నివారణ కోసం ఉద్యమం చేద్దాం

**– రైతు సమస్యల పరిష్కార వేదికగా బివి అగ్రికల్చర్ ఫౌండేషన్**

**నంద్యాల, అక్టోబర్ 23, ప్రభాతవార్త:** రైతుల సమస్యల పరిష్కార వేదిక బొజ్జావెంకటరెడ్డి అగ్రికల్చర్ ఫౌండేషన్ పనిచేస్తుందని చైర్మన్ బొజ్జా దశరథరామిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పట్టణం శివారులోని భీమ లింగేశ్వర ఆలయ ప్రాంగణంలో 20వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రజాబాంధువుడు, అవినీతి మచ్చలేని ప్రజల మనిషి,ఎమ్మెల్యేగా, ఎంపీగా ఎనో నసేవలు అందించిన బొజ్జావెంకటరెడ్డి అశయాలకు అనుగుణంగా ఈ అగ్రికల్చర్ ఫౌండేషన్ ఏర్పాటు చేశామన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. గత 20 సంవత్సరాలుగా ఆయన అశయాలకు అనుగుణంగా రైతులకు అండగా రాయలసీమ సాగునీటి సమితి అధ్వర్యంలో కరువు నివారణ కోసం అన్ని సంఘాలతో కలిసి ఉద్యమం చేస్తున్నామన్నారు. అధునిక వ్యవసాయ పద్దతులను రైతులకు తెలియజేస్తు అధిక దిగుబడులకు సూచనలు ఇస్తున్నామన్నారు. రాయలసీమ సమస్యలు పట్టించుకొని ప్రభుత్వం, పార్టీలపై వత్తిడి పెంచేలా రైతు ఉద్యమం చేపట్టబోతున్నామన్నారు. రాజకీయ పార్టీల నిర్లక్ష్యాన్ని ఎండగట్టెందుకు పార్టీలకతీతంగా ప్రత్యేక రాష్ట్ర సాధన దిశగా ఐక్య ఉద్యమం చేస్తామని ఆత్మకూరు ప్రముఖ సీనియరు వైద్యులు డి నాగన్న పేర్కొన్నారు. ఐటిసి మేనేజర్లు చక్రధర్‌రావు, మహేశ్వర్‌రెడ్డిలు మాట్లాడుతూ మిరప సాగులో మెలకువలు, చీడ పీడల నివారణపై సలహాలు సూచనలు ఇచ్చి అధిక ఉత్పత్తి సాధించే పద్ధతులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. బొజ్జా వెంకటరెడ్డి సేవలు కొనియాడుతూ రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డా.జి.రామకృష్ణారెడ్డి, సీనియరు న్యాయవాది శంకరయ్య, అర్యవైశ్య ప్రముఖులు నెరవాటి సత్యనారాయణ, సుబ్బరామయ్య, జిల్లెల శ్రీరాములు, మహమ్మద్‌గౌస్, నసరుల్లా ఖాన్‌లు పేర్కొన్నారు. లింకాబుక్ స్థానం సంపాదించిన శివప్రసాద్‌రెడ్డి 65 నుండి 70 సంవత్సరాల వయసులో డిగ్రీ, పిజిలను సాధించిన ఏర్వ రామచంద్రారెడ్డిలను అగ్రికల్చర్ ఫౌండేషన్ వారు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పలువురు మేధావులు పాల్గొన్నారు.

## సేవాదళ్ కుటుంబ సభ్యులకు దీపావళి బాణసంచా పంపిణీ



**పత్తికొండ, అక్టోబరు 23, ప్రభాతవార్త :** పోచమిరెడ్డి సేవా కార్యాలయం నందు ఆదివారం జగనన్నకు తోడుగా పేదప్రజలకు అండగా పోచమిరెడ్డి సేవాదళ్ ఆధ్వర్యంలో సేవాదళ్ కుటుంబ సభ్యులకు దీపావళి బాణాసంచ పంపిణీ చేయడం జరిగింది. ఉదయం 11గంటల నుండి సాయంత్రం 7గంటల వరకు పోచంరెడ్డి సేవాదళ్ కుటుంబ సభ్యులకు వ్యవస్థాపకులు పోచమిరెడ్డి మురళీధర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రతి ఒక్క పోచంరెడ్డి సేవాదళ్ కుటుంబ సభ్యులకు దీపావళి బాణాసంచా స్వీట్ బాక్సులు అందించడం జరిగింది. పెరిగిన బాణాసంచా ధరల రీత్యా పేద మధ్య తరగతి ప్రజలు దీపావళి పండుగను జరుపుకోవడం కష్టతరం అయిన వేళ పంపిణీ కాస్త ఊరట ఇచ్చిందని సేవాదళ్ సభ్యులు పేర్కొన్నారు. అలాగే సేవాదళ్ కుటుంబ సభ్యులకు జగనన్న పుట్టినరోజు సందర్భంగా రూ.3లక్షల నుండి రూ.5లక్షల వరకు ఇన్సూరెన్స్‌ను ఉచితంగా అందిస్తామని మురళీధర్ రెడ్డి తెలియజేశారు. సేవాదళ్ కార్యాలయం దగ్గరకు వచ్చి దీపావళి బాణాసంచా,స్వీట్ బాక్సులు తీసుకువెళ్లే సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి అనిత,కోటి,దేవరగట్టు లక్ష్మి,వార్డు మెంబర్లు బోడా సావిత్రి,లైట్ నాగరాజు,శివ,మాజీ ఉపసర్పంచ్ కోటేశ్వరరావు,గోవింద రాజు,పోచిమిరెడ్డి సేవాదళ్ కుటుంబ సభ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## జాతులు వేరైనా తల్లి ప్రేమ ఒకటే



**దేవనకొండ, అక్టోబరు 23, ప్రభాతవార్త :** జాతులు వేరైనా తల్లి ప్రేమ ఒకటే అనడానికి ఇందుకు నిదర్శనం దేవనకొండలోని బిసి కాలనీలో పంది జాతి వైరం మరచి కుక్క పిల్లలకు పంది పాలు ఇచ్చి తల్లి ప్రేమను చూపించింది. పందులకు కుక్కలకు మద్య వైరం సై అంటే సై అన్నట్టుగా ఉంటుంది. కానీ కుక్కపిల్లలు పాలు లేక అల్లాడుతుంటే పక్కనే ఉన్న పంది తన యొక్క జాతిని పక్కనపెట్టి తల్లి ప్రేమను చూపిస్తూ కుక్క పిల్లలకు పాలు ఇచ్చి ఆకలిని తీర్చింది. బిసి కాలనీవాసులు పంది కుక్కపిల్లలకు పాలివ్వడంతో జాతులలో కూడా తల్లి ప్రేమ అంత..ఇంత..అని చెప్పలేమని కాలనీవాసులు వాపోయారు.

## నవంబరు 10న అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

**తుగ్గలి, అక్టోబరు 23, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన తుగ్గలిలోని ఎంపిడిఓ కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన రాజ్యాంగ నిర్మాత,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నవంబరు 10వ తేదీన గురువారం ఉదయం 10.30గంటలకు నిర్వహించడం జరుగుతుందని ఏపి ఎమ్మార్పీఎస్,ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల టిఎం రమేష్ మాదిగ ఆదివారం విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఏపి ఎస్‌సి కమీషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మార్పీఎస్,ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బుంగ దాసరి సువర్ణరావుతో పాటు పలువురు ప్రభుత్వ అధికారులు,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పాల్గొంటారని తెలిపారు. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి రాష్ట్రంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## దేవరగట్టులో విశేష పూజలు

**హొళగుంద, అక్టోబరు 23, ప్రభాతవార్త :** మండలంలోని నెరణికి,నెరణికి తాండ,కొత్తపేట గ్రామాల మద్య ఎత్తైన కొండల్లో వెలసిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామికి ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు గిరిస్వామి,మనోహర స్వామిలు మాలమల్లేశ్వర స్వామికి జలాభిషేకం,బండారు అర్చన, అమ్మవారికి కుంకుమార్చన,మహామంగళారతినిచ్చి ప్రత్యేక విశేష చేశారు. మహిళలు ప్రతిమెట్టుకు బండారు అంటిస్తూ గిరిపైకి ఎక్కారు. విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు,సభ్యుల ఆద్వర్యంలో అన్నదాన వసతి కల్పించారు. ఈ పూజల్లో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## జోడో యాత్రలో రాహుల్‌గాంధీని కలిసిన కెసిటిఆర్ యూత్ అధ్యక్షులు వీరేష్



**హొళగుంద, అక్టోబరు 23, ప్రభాతవార్త :** రాహుల్‌గాంధీ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు చేపట్టిన భారత్ జోడోయాత్రలో భాగంగా రాహుల్‌గంధీని ఇంగళదహాల్ కెసిటిఆర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు వీరేష్ కలవడం జరిగింది. రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగుల గురించి అలాగే రాష్ట్రానికి స్పెషల్ స్టేటస్,మెడికల్ కళాశాల గురించి తెలియజేస్తూ రాహుల్‌గాంధీకి వినతిపత్రం అందచేశారు. ఆంధ్ర రాష్ట్రం గురించి,నిరుద్యోగం గురించి అసెంబ్లీలో చర్చించాలని కోరారు. దేశానికి వెన్నెముక అయిన గ్రామాలు అభివృద్దికి నోచుకోవడం లేదన్నారు. కావున గ్రామాలకు స్పెషల్ ఫండ్ ద్వార గ్రామాల అభివృద్దికి కృషి చేయాలని కోరారు.

## వాల్మీకి బోయలను ఎస్‌టి జాబితాలో చేర్చే అంశాన్ని విరమించుకోవాలి


**– వైకాపా ఎస్‌టి సెల్ మండల అధ్యక్షుడు రమావత్ భీమ నాయక్**

**తుగ్గలి, అక్టోబరు 23, ప్రభాతవార్త :** వాల్మీకి బోయ సామాజిక వర్గాలను ఎస్‌టి జాబితాలో చేర్చొద్దని,రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి బోయలను ఎస్‌టి జాబితాలో చేర్చే అంశాన్ని వెంటనే ఉపసంరించుకోవాలని వైకాపా ఎస్‌టి సెల్ మండల అధ్యక్షుడు రమావత్ భీమ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వాల్మీకి బోయలను ఎస్‌టి జాబితాలో చేర్చడం వల్ల నిజమైన గిరిజనులు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. మార్పు లేని సామ్రాజ్యంలో గిరిజనులు ఉన్నత చదువులు చదివినప్పటికీ ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేక ఆర్థికంగా రాజకీయంగా వెనుకబడి ఎదగలేక అడవి ప్రాంతంలోనే కొండలకు,గుట్టలకు పరిమితమై తిని,తినక జీవనం కొనసాగిస్తున్న తమకు నేడు వాల్మీకి బోయలను ఎస్‌టి జాబితాలో చేర్చితే తమకు తీవ్ర అన్యాయం తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. ఆర్థికంగా రాజకీయంగా ఎదిగిన వాల్మీకి బోయలను ఎస్‌టి జాబితాలో చేర్చడం న్యాయం కాదని,రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి బోయలను ఎస్‌టి జాబితాలో చేర్చే ఆలోచన విరమించుకోవాలని అలాగే భారత రాజ్యాంగాన్ని కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. ఒకవేళ తప్పని పరిస్థితుల్లో వాల్మీకి బోయలను ఎస్‌టి జాబితాలో చేర్చాల్సి వస్తే ప్రస్తుతం ఎస్‌టిలకు 6శాతం ఉన్న రిజర్వేషన్‌ను 30శాతానికి పెంచి వాల్మీకి బోయ కులాలకు ఎస్‌సి,ఎస్‌టి అట్రాసిటీ వారికి వర్తించకుండ చేయాలన్నారు.

## పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలి

**నందవరం, అక్టోబర్ 23, ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా కురిసిన భారీవర్షాల కారణంగా నష్టపోయిన రైతుల పత్తి, మిరప పంటలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పంపన్న గౌడ్, సిపిఐ మండల కార్యదర్శి గిడ్డయ్య, సహాయ కార్యదర్శి విజేంద్రలు డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని వివిధ గ్రామాల్లో వారు పర్యటించి అధిక వర్షాలు కురియడం ద్వారా రక రకాల పంటలు పూర్తిస్థాయిలో దెబ్బతిన్నాయని వారు అరోపించారు. రైతులు పెట్టిన పెట్టుబడి కూడ రానటువంటి పరిస్థితుల్లో రైతాంగం ఉందని ఒక పక్క నకిలీ విత్తనాల వల్ల మరో పక్క అధిక వర్షాల వల్ల నష్టపోయినటువంటి రైతులను అధికార ప్రభుత్వం అదుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ రైతు సంఘం నాయకులు విజయ్‌కుమార్, బాబు, మల్లేష్, చెన్నప్ప, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## భోనాలతో గ్రామోత్సవం



**వెలుగోడు, అక్టోబరు23, ప్రభాతవార్త :** వెలుగోడు పట్టణంలోని ద్వారకా నగర్‌చెందిన తొగట వీరక్షేత్రియులు చౌడేశ్వరీదేవి అదివారం ఘనంగా భోనాలను సమర్పించారు. ఈసందర్భంగా భక్తి శ్రద్దలతో పాటలు పాడుతూ భోనాలతో దేవాలయం వరకు గ్రామోత్సవం నిర్వహించారు. ఈ గ్రామోత్సవానికి భక్తులు భారీగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి కరుణకటక్షాలు పొందారు. ఈ కార్యక్రమంలో నీలం వెంకటరామయ్య, ఓబులేసు, సుబ్రహ్మణ్యం, శేషయ్య, నూలు వెంకటయ్య, నాగరాజు, నాగేశ్వరరావు, శ్రీకాంత్ తదితరు పాల్గొన్నారు.

# కార్తీక వనభోజన ఆహ్వానపత్రికలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే,శాలివాహన కార్పొరేషన్ చైర్మన్

**బనగానపల్లె,అక్టోబర్23,ప్రభాతవార్త:** అక్టోబర్ 26వ తేది నుండి కార్తీకమాసం ప్రారంభంకానున్న శుభసందర్భంగా బనగానపల్లె నియోజకవర్గం కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నవంబర్ 6వ తేది నంద్యాల రోడ్డులోని శ్రీ వీరప్పయ్య స్వామి (నేలమఠం) నందు రెండవ ఆదివారం రోజు తృతీయ కార్తీకమాస వనభోజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అందులో భాగంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,ఏపీ శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ పురుషోత్తంలు ఆదివారం వనభోజన మహోత్సవ ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం కార్తీకమాస వనభోజన కార్యక్రమంలో యాగంటిలో మీకు అన్నదాన సత్రానికి స్థలాన్ని కేటాయిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు.అందులో భాగంగానే సుమారు 12ఎకరాలు కొండ ప్రాంతమంతా ప్రొక్లెయిన్లతో తవ్వించి చదును చేసే కార్యక్రమం జరుగుతుందని అది పూర్తయిన తరువాత మీకు ఇచ్చిన మాట ప్రకారం యాగంటిలో అన్నదాన సత్రానికి స్థలం కేటాయి స్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ పురుషోత్తం మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాలోని బనగానపల్లె నియోజకవర్గ శాలివాహన సంఘం ఈప్రాంత కుమ్మర్లను అందరిని ఐక్యంచేసి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారని, విద్యార్థుల్లో కూడా పోటీతత్వం పెరిగేలా ప్రోత్సహిస్తూ బహుమతులను అందించడం చాలా అభినందనీయమని ఆయన కొనియాడారు.కమిటీ ఏర్పడిన నాటి నుండి నిర్విరామంగా కార్యక్రమాలు చేస్తున్నా బనగానపల్లె నియోజకవర్గ శాలివాహన సంక్షేమ సంఘం వారందరిని అభినందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.రాబోయే రోజులలో రాష్ట్ర నలుమూలాల శాలివాహన మొల్ల విగ్రహాలు పెట్టే విధంగా ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. సురేష్, బాబయ్య,శివరామ్, నాగరాజు,శివయ్య,రఘురాముడు,సుబ్బయ్య,హరి, శివరామకిట్టు, బెజ్జన్న, నాగేంద్ర, సొంగాల రవి,నాగమయ్య,సుబ్బసాయి పాల్గొన్నారు.



# బాషా విద్వేషాలతో మాతృభాషలకు ముప్పు

**- సాహితీస్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగార మోహన్**

**ఆదోనిలీగల్, అక్టోబర్23, ప్రభాతవార్త ;** దేశమంతా హిందీ అమలు చేయాలన్న అమిత్‌షా నేతృత్వంలోని పార్లమెంటరీ కమిటీ సిఫారస్సులను వ్యతిరేకిస్తున్నామని అవి అమలైతే భాషల మనుగడ అసాధ్యమని, భాష్యా విద్వేషాలను రగిలించడం వల్ల మాతృభాషలకుముప్పు తప్పదని సాహితీస్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగార మోహన్ అన్నారు. పట్టణంలోని యూటీఎఫ్ కార్యాలయంలో జరిగిన విస్తృతస్థాయి సమావేశం జిల్లా కార్యదర్శి ఆవులబసప్ప అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ హిందీభాషను దేశంలో అన్ని ఉన్నత విద్యాసంస్థల్లోనూ, శిక్షణా సంస్థల్లో ప్రవేశపెట్టడం వల్ల ఉపాధి అవకాశాఉ కోల్పోతామని, ఇప్పటికీ వివిధ రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయన్నారు. సుమారు 1500 యేళ్ల క్రితం పుట్టిన తెలుగు ప్రభుత్వ నిర్ణయంతో కనుమరుగయ్యే అవకాశం ఉందన్నారు. వివిధ రాష్ట్రాల మధ్య పరస్పర సంభాషణ ఉత్తర ప్రత్యుత్తరాలు సైతం హిందీలో జరపాలని సిఫారసు చేయడం అధికారాన్ని అడ్డుపెట్టుకుని భారత సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీయడమేనన్నారు. అందుకే పార్లమెంటరీ కమిటీ ఇచ్చిన 112 సిఫారసులన్నీ వివిధ భాషల అస్తిత్వాన్ని ప్రమాదంలో పడేసేలా ఉన్నాయన్నారు. భారతీయ భాషల మధ్య చిచ్చు రేపి భాష్యా యుద్ధానికి తెరతీయడం మంచిదికాదన్నారు. దేశం నిండా అన్నీ రాష్ట్రాల్లో పరిపాలనను హిందీ వాళ్లతో నింపి మనపై పెత్తనం చెలాయించే కుట్రపూరిత ఆలోచనకు నిదర్శనమేని ఈ షిపారసులన్నారు. ఆయా రాష్ట్రాల్లోని మాతృభాషలను బతికించి అందులోని, సంస్కృతిని, సాహిత్య చరిత్రను వర్తమానసమాజానికి అందించాల్సిన పాలకులు మాతృభాషల్ని మట్టి కరిపించే చర్యలు సమంజసం కాదన్నారు. భాషను నాశనం చేసే జతి నాశనమవుతుందనే పోకడలను వీడి దేశంలోని అన్నీ భాషలను అభివృద్ధి పరచాలని చేయాలన్నారు. అలాగే దేశంలో హిందీ అమలు చేయాలన్న సిఫారస్సులపై రాష్ట్ర పాకులు, ప్రతిపక్ష పార్టీలు తమవైఖరివెల్లడించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశలంఓ డివిజన్ నాయకులు సుబ్బన్న, రఘు, భాస్కర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ నాయకుడి మృతికి మాజీ ఎమ్మెల్యే బీసీ సంతాపం

**అవుకు, అక్టోబర్23, ప్రభాతవార్త:** అవుకు మండలంలోని గోకులదిన్నె గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు యానం సుధాకర్‌రెడి (26) మృతికి బనగానపల్లె నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సంతాపం తెలియజేశారు. యానం సుధాకర్‌రెడ్డి కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందారు. ఈ విషయాన్ని స్థానిక టీడీపీ నాయకుల ద్వారా తెలుసుకున్న బీసీ జనార్ధన్‌రెడ్డి గోకులదిన్నె గ్రామానికి చేరుకుని సుధాకర్‌రెడ్డి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి కారణాలను అడిగి తెలుసుకుని మృతుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. బీసీ వెంట స్థానిక టీడీపీ నాయకులు ఉన్నారు.



# శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో ధనత్రయోదశి పూజలు



**వెల్దుర్తి, అక్టోబర్23, ప్రభాతవార్త :** స్థానిక శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆదివారం ఆర్యవైశ్యమహిళలు ధనత్రయోదశి ముగ్గులు వేసి అర్చకులు విశ్వనాథ్‌శర్మ అర్చకత్వమున ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ దీపావళి ధన త్రయోదశితోనే ప్రారంభమవుతుందన్నారు. ధనత్రయోదశికా ధంతేరస్, ధన్‌తేరస్ అనే పేర్లు ఉన్నాయన్నారు. ఈ ఏడాది ధన్‌తేరస్ కార్తీక మాసంలోని కృష్ణ పక్ష త్రయోదశి రోజున ధనత్రయోదశిని జరుపుకుంటామన్నారు. ఈ రోజు లక్ష్మీదేవి, కుబేరుడితో పాటు ఆయురే ్వ కర్త ధన్వంతరిని పూజిస్తారన్నారు. ఈ రోజున బంగారం లేదా వెండి కొనుగోలు చేసి దాచుకుంటారన్నారు. ఇలా చేయడం వల్ల ఆ ఒల్లు అష్ట ఐశ్వర్లాతో తుల తూగుతుందని నమ్ముతారన్నారు. దీపావళి పండుగను పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక అలంకరణతో పూజలు చేశారు.

# జర్నలిస్టుపై దాడిని ఖండించిన వైసిపి నాయకులు

**పత్తికొండ, అక్టోబరు 23, ప్రభాతవార్త :** ఏబిఎన్ ఆంధ్రజ్యోతి రిపోర్టర్ పక్కీరప్పపై దాడిని వైసిపి నాయకులు ఖండించారు. ఎమ్మెల్యే శ్రీదేవి ఆదేశాల మేరకు ఆదివారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఎంపిపి నారాయణదాసు అధ్యక్షతన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిపి నారాయణదాసు మాట్లాడుతూ ఏబిఎన్ ఆంధ్రజ్యోతి విలేకరి పక్కీరప్పపై దాడిని తీవ్రంగా ఖండించారు. అనవసరంగా అధికార పార్టీపై బురదచల్లడం మంచిపద్ధతి కాదన్నారు. ఈ మధ్యకాలంలో అధికార పార్టీ నాయకులు అక్రమ దందాలు చేశారని కొన్ని పత్రికల్లో వస్తున్నాయని అలాంటి వాళ్లు ఎవరైనా ఉంటే వాళ్ల పేర్లు రాస్తే అలాంటి వ్యక్తులపై పార్టీ చర్యలు చేపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ సోమశేఖర్ మాట్లాడుతూ విలేకరిపై దాడి జరగడం అమానుషమన్నారు. విలేకర్లు ఉండడం వల్లే సమాజంలో ఏమి జరుగుతుందో ప్రజలకు తెలుస్తుందన్నారు. అలాంటి మీడియాపై దాడి చేయడం మంచి పద్ధతి కాదన్నారు.

# పట్టభద్రుల ఓటు నమోదు చేసుకోండి

**ఆస్పరి, అక్టోబరు 23, ప్రభాతవార్త :** డిగ్రీ పూర్తయిన విద్యార్థులు పట్టభద్రుల ఓటును నమోదు చేసుకోవాలని తెదేపా నాయకులు సతీష్‌కుమార్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని నగరూరు గ్రామంలో యువకులకు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై అవగాహన కల్పిస్తూ దరఖాస్తు ఫారాలు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడలేనివిధంగా నిరుద్యోగ యువతీ, యువకులకు నిరుద్యోగ బృతి ఇచ్చి అండగా నిలిచిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పించకపోవడంతో రోడ్డున పడ్డారన్నారు. వైకాపా అధికారంలోకి వస్తే ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు తప్ప ఎటువంటి పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వకుండ కాలయాపన చేస్తున్నారన్నారు. నిరుద్యోగ యువత బాగుపడాలంటే చంద్రబాబు తిరిగి అధికారంలోకి వస్తే యువతకు భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యూత్ నాయకులు సాగర్, లోకేష్, యువకులు రాము, శిరీష, తులసి, మల్లిక, తనుశ్రీ, మాధవి, కావేరి, రేవతి తదితరులున్నారు.

# తెదేపాను అధికారంలోకి తెచ్చేందుకు ప్రతిఒక్కరు సైనికుల్లా పనిచేయాలి

**- ధర్మారం సుబ్బారెడ్డి**




**బేతంచెర్ల, అక్టోబర్23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొనసాగుతున్న రాక్షస పాలనను సాగనంపి తెదేపాను అధికారంలోకి తెచ్చేందుకు ప్రతిఒక్క నాయకుడు, కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని డోన్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మారం సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని అంబాపురం గ్రామంలో సర్పంచ్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ప్రస్తుత ప్రభుత్వం ప్రజల పై మోపుతున్న భారాలను వివరించడం జరిగింది. విద్యుత్ బిల్లులు, నిత్యావసర సరుకుల ధరలు, డీజిల్, పెట్రోల్ ధరల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పన్నుల కొనసాగింపు తదితర వాటిని గురించి వివరించారు. దీంతోపాటు శాంతిభద్రతలు లోపించాయని, మహిళలకు భద్రతలేదన్నారు. పత్రికలకు, ప్రజలకు స్వేచ్ఛగా తమ భావాలను వ్యక్తం చేసే స్వేచ్ఛ కూడా కరువైందని ఆయన అన్నారు. ఇలాంటి రాక్షస పాలనను వచ్చే ఎన్నికల్లో సాగనంపాలని ఆయన కోరారు. ఆయన వెంట టీడీపీ మండల కన్వీనర్ యల్ల నాగయ్య, ఆర్ బుక్కాపురం సర్పంచ్ తలారి నాగరాజు, గొర్రెలకాపరుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వరరావుయాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వలసల రామకృష్ణ, తిరుమలేష్ చౌదరి, బీసీసెల్ నాయకుడు ఎర్రమల్ల నాయుడు, షేక్షావలి చౌదరి, పలువురు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు గుడికల్ సద్గురు హుసేన్‌పీరా స్వాముల ఆరాధన

**వెల్దుర్తి, అక్టోబర్23, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వెల్దుర్తిలో ఈనెల 24న సోమవారం అల్లిపీరాస్వాముల భజనమందిరంలో శ్రీ గుడికల్ సద్గురు హుసేన్‌పీరా స్వాముల ఆరాధన ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మేఘనాథ్‌రెడ్డి, నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం వారు మాట్లాడుతూ 24న స్వామి వారి గంధమహోత్సవం, 25న మంగళవారం ఆరాధన మహోత్సవం సద్గురు గాజి హుసేన్ పీరాస్వాముల అధ్యక్షతన జరుగునన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి గురుకుల కమిటీ మేనేజర్ కామేశ్వరయ్య, ప్రధానకార్యదర్శులు గొట్ల ఓమేంద్రబాబు, గొట్ల శ్రీశైలవాసు, గొట్ల శాంతమ్మ, ఉపకార్యదర్శులు గొట్ల శివ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలకై ఉద్యమిద్దాం..

**ఆస్పరి, అక్టోబరు 23, ప్రభాతవార్త :** కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై ఉద్యమాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా నాయకులు నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం ఆస్పరిలో స్థానిక జడ్‌పి పాఠశాల ఆవరణలో సిఐటియు మండల కార్యదర్శి రామాంజనేయులు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడి, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికులకు సమాన పనికి సమాన వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. కార్మికులపై ఉన్న పనిభారం తగ్గించి వారి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలన్నారు. అలాగే కార్మికులకు ఆసుపత్రి ఖర్చులు ప్రభుత్వమే భరించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే స్వచ్ఛభారత్ కార్మికులకు గతంలో మాదిరిగానే వారి అకౌంట్లలోకి జీతాలు జమచేయాలన్నారు. విఆర్‌ఏలను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. రాష్ట్రంలో ఉన్న కాంట్రాక్టు ఉద్యోగులకు ప్రభుత్వవ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. రాష్ట్ర సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు తప్ప మూడేళ్లు గడిచినా కార్మికుల సమస్యలు పరిష్కరించలేదన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికై పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ నెల 30,31వ తేదీల్లో ఎమ్మిగనూరులో జరిగే సిఐటియు జిల్లా మహాసభలకు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయానలి కోరారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి హనుమంతు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బాలకృష్ణ, రైతుసంఘం మండల కార్యదర్శి రంగస్వామి, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు దస్తగిరమ్మ తదితరులున్నారు. అనంతరం నూతన కమిటీ ఎన్నిక మండల కార్యదర్శిగా రెండోసారి రామాంజినేయులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మరో 12మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

# రైతు ఆత్మహత్యల ప్రభుత్వ సహాయంపై విచారణ



**బండిఆత్మకూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త:** ఇటీవల కాలంలో బండిఆత్మకూరు మండలంలో రైతులు అప్పుల బాధలు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న రైతులకు ప్రభుత్వం సహాయం అందించింది. ఆదివారం కేంద్ర బృందం మండలంలోని ఆత్మహత్య చేసుకున్న మండలంలోని 6 మంది ఆత్మహత్య చేసుకున్న రైతుల వివరాలు గురించి విచారణ చేపట్టారు. రైతుల భార్యలు వారి పిల్లలతో కేంద్ర బృందం ఏవిధంగా అప్పులు చేసుకున్నారు. ఎంతవరకు అప్పులయ్యాయి అనే కోణంలో విచారించారు. ఈకార్యక్రమంలో కేంద్ర బృందం సభ్యులు డా.రాంబాబు, డా.రాము, డా.విష్ణుకృష్ణ, ఎఇఓ సునంద, గ్రామ వ్యవసాయ సహాయకులు సుహాషిని రాజశేఖర్, శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణనంది దేవస్థానంలో కోయిల్ అర్వర్ తిరుమంజనం



**బండిఆత్మకూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త:** మండలంలోని కృష్ణనంది దేవాలయంలో మనఊరు మన బాధ్యత అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. నవనందుల్లో ఒకటైన కృష్ణనంది దేవస్థానం నందు మనగుడిని మనమే శుభ్రం చేసుకుందాం అనే కార్యక్రమంలో భాగంగా నంద్యాల పరిసర ప్రాంతాల నుంచి వారితో పాటు వెంగళ్‌రెడ్డి పేట గ్రామ ప్రజలు స్వచ్ఛదంగా వచ్చి సామాజిక కార్యకర్త శివకుమార్‌రెడ్డి అధ్వర్యంలో ఆదివారం కృష్ణనంది దేవాలయ పరిసర ప్రాంతాలు కోనేరు, పలుచోట్ల శుభ్రం చేశారు. వారు ఈసందర్భంగా మాట్లాడుతూ సాక్షాత్తు విష్ణునారాయణ మూర్తి ప్రతిష్టించిన కృష్ణనంది దేవస్థానం నందు సేవ చేయడం సంతృప్తి నిచ్చిందన్నారు. ప్రతి గ్రామంలో స్వచ ్ఛదంగా ప్రజలుమందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని వారు కోరారు. కార్యక్రమంలో పల్లె సోమశేఖర్‌రెడ్డి, పల్లె తిరుపం రెడ్డి, బాలీశ్వం రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, పల్లె మహీంద్రారెడ్డి, అదిలక్ష్మీరెడ్డి, కమిటీ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బేతంచెర్లలో 200ప్యాకెట్ల రేషన్ బియ్యం పట్టివేత

**బేతంచెర్ల, అక్టోబర్23, ప్రభాతవార్త:** బేతంచెర్ల మండల పరిధిలోని బుగ్గానిపల్లె గ్రామంలో నిలువ ఉంచిన 100ప్యాకెట్ల రేషన్ బియ్యాన్ని నంద్యాల నుండి బెంగుళూరుకు తరలిస్తున్న మరో 100ప్యాకెట్ల రేషన్ బియ్యాన్ని ఆదివారం పట్టుకున్నట్లు సీఐ ప్రీతమ్‌రెడ్డి తెలిపారు. వివరాల మేరకు బేతంచెర్ల పట్టణంలోని జెండా జెండాపేటకు చెందిన లక్ష్మిదేవి బుగ్గానిపల్లెలోని చాంద్‌బీ ఇంట్లో 100ప్యాకెట్ల రేషన్ బియ్యాన్ని నిలువ ఉంచిందని వచ్చిన సమాచారం మేరకు దాడిచేసి బియ్యం ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. అలాగే నంద్యాలకు చెందిన షేక్ అల్లబకాష్ అనే వ్యక్తి ఏపీ 26టీఏ 0383 అల్విన్ లారీలో బెంగుళూరుకు 100ప్యాకెట్ల రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా సమాచారం మేరకు బేతంచెర్లలోని శేషారెడ్డి హైస్కూల్ వద్ద లారీని సీజ్‌చేసి బియ్యం ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. ఇరువురి నిందితుల పై కేసు నమోదుచేసి పట్టుబడిన బియ్యం ప్యాకెట్లను తహసీల్దార్‌కు స్వాధీనం చేసినట్లు ఆయన తెలిపారు.




# బాణసంచా కాల్చే సమయంలో జాగ్రత్తలు పాటించాలి

**- పత్తికొండ డిఎస్పీ శ్రీనివాసులు**



**వెల్దుర్తి, అక్టోబర్23, ప్రభాతవార్త :** బాణసంచా కాల్చే సమయంలో జాగ్రత్తలు పాటించాలని పత్తికొండ డిఎస్పీ శ్రీనివాసులు సూచించారు. స్థానిక బాలుర ఉన్నతపాఠశాలలో ఏర్పాటుచేసిన బాణసంచా దుకాణాలను ఆదివారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. దుకాణాల లైసెన్స్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ నిర్ణీత గడువులోనే బాణసంచా అమ్మకాలు జరుపాలన్నారు. అగ్నిప్రమాదాలు జరుగకుండా బాణసంచా దుకాణాల వద్ద అగ్నినిరోధక సామాగ్రిని దగ్గరలో ఉంచుకోవాలన్నారు. ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా బాణసంచా కాలిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ వెంట వెలు ్ద ర్తి సిఐ యుగంధర్, ఎస్సై రామమోహన్‌రెడ్డి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిని గెలిపించండి

**బేతంచెర్ల, అక్టోబర్23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 2023 మార్చిలో జరగబోయే పట్టభ ద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిని గెలిపించాలని మండల టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు సి.పి.రాముడు కోరారు. ఆదివారం మండల పరిధిలోని సిమెంట్‌నగర్‌లో యువతియువకులకు ఎమ్మెల్సీ ఓట్ల నమోదు పై అవగాహన కల్పించారు. ఆయనతోపాటు తెలుగుయువత వెంకటేశ్వర్లు, సోషల్ మీడియా ప్రతినిధి చంద్రమోహన్, మండల కార్యదర్శి వాసు, మైనార్టీ నాయకులు సుభాన్, మాబు తదితరులు ఉన్నారు.



# మృతుని కుటుంబానికి టీడీపీ నాయకుల ఆర్థిక సహాయం

**బేతంచెర్ల, అక్టోబర్23, ప్రభాతవార్త:** పట్టణంలోని దుర్గాపేటలో వీరగాళ్ల మద్దయ్య(58) కుటుంబానికి ఆదివారం టీడీపీ నాయకులు ఆర్థిక సహాయాన్ని అందించారు. మద్దయ్య గుండెపోటుతో మృతి చెందడంతో సమాచారం అందుకున్న టీడీపీ నాయకులు షేక్షావలి చౌదరి, యల్ల నాగయ్య, టైలర్ రాముడు, రామకృష్ణలు మద్దయ్య భౌతికకాయానికి పూలమాలలువేసి సంతాపం తెలియజేశారు. అనంతరం మృతుని భార్య దేవమ్మకు ఆర్థిక సహాయాన్ని అందించారు. వీరితోపాటు గూటం శివ, నంద్యాల మధు, డ్రైవర్ శివ తదితరులు ఉన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**పాణ్యం, అక్టోబర్23, ప్రభాతవార్త ;** 1983-84 ఎస్ఎస్‌సీ బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మండల కేంద్రంలోని కృష్ణ ఫంక్షన్హాల్‌లో వైభవంగా జరిగింది. విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో గురువైలన ఓబుల్‌రెడ్డి, వెంకటరెడ్డి, మాస్టర్లు హేమలతకు సన్మానం చేశారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు తాము చదువుకున్న సమయంలో నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఆనందంగా ఉత్సాహంగా వేడుకను జరుపుకున్నారు. అలానాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చదువుకున్న పాఠశాల అభివృద్ధికి, పేద విద్యార్థులకు తమవంతు సహాయ సహకారాలు అందించి అభివృద్ధి చేసేందుకు తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో విజయ్‌కుమార్‌శర్మ, భోలత, ఎం.రామ్మోహన్‌నాయుడు, (లాయర్‌బాబు), సిమెంట్ శీను, సుజాత, నిరుపమ, ఉమా, వసంత, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# నిబంధనల మేరకు బాణసంచా విక్రయాలు చేయండి

**- సీఐ ప్రీతమ్‌రెడ్డి**



**బేతంచెర్ల, అక్టోబర్23, ప్రభాతవార్త:** దీపావళి పర్వదినం సందర్భంగా బాణసంచా విక్రయాలను నిబంధనల మేరకు విక్రయించాలని లైసెన్స్‌దారులకు సీఐ ప్రీతమ్‌రెడ్డి ఆదివారం ఆదేశించారు. పట్టణంలోని బాణసంచా విక్రయాల కోసం ఏర్పాటుచేసిన దుకాణాలను సీఐ తనిఖీ చేశారు. నిబంధనలను అతిక్రమించి విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జనసంచారానికి దూరంగా బహిరంగ ప్రదేశాలలో కోవిడ్ నిబంధనలు పాటిస్తూ విక్రయాలు చేయాలని ఆయన సూచించారు. ఆయనతోపాటు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# లైసెన్సులు లేకుండా టపాసులు విక్రయిస్తే కఠిన చర్యలు



**మిడుతూరు, అక్టోబర్23, ప్రభాతవార్త ;** వ్యాపారస్థులు తమ వ్యాపార లాభావేర్చ కోసం లైసెన్సులు లేకుండా టపాసులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ మారుతిశంకర్ హెచ్చరించారు. దీపావళి సందర్భంగా టపాసులు నిల్వలు ప్రమాదశవాత్తు పేలి ప్రాణాలు మంటల్లో కలిసిపోతున్నాయన్నారు. ముందు జాగ్రత్తలు తీసుకుంటే ఇలాంటి ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చన్నారు. ఇందులో భాగంగా ఎస్ఐ ఆదివారం మిడుతూరులోని పలు దుకాణాలను తనిఖీ చేశారు. లైసెన్సులు లేకుండా టపాసులు విక్రయించవద్దని, దుకాణాల యజమానులను హెచ్చరించారు.

# వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని అఖండ మెజార్టీతో గెలిపించండి

**బనగానపల్లె, అక్టోబర్23, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక వైఎస్సాం సీపీ పార్టీ కార్యాలయం నందు బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని బనగానపల్లె, అవుకు మండలాల పీఆర్టీయు ఉపాధ్యాయ సంఘం నాయకులు ఆదివారం కలిసి వైసీపీ తరుపున పశ్చిమ రాయలసీమ శాసన మండలి అభ్యర్థిగా పోటీచేస్తున్న వెన్నపూస రవీంద్రారెడ్డికి తమ సంపూర్ణ మద్దతు తెలియజేశారు. అలాగే బనగానపల్లె నియోజకవర్గంలో వంద మంది సెకండరీ గ్రేడ్ టీచర్లను స్కూల్ అసిస్టెంట్లుగా, స్కూల్ అసిస్టెంట్లను ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతిని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కల్పించడంతో పీఆర్టీయు సంఘం నాయకులు స్వీట్లు పంచి పూలమాలలు, శాలువతో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని సత్కరించారు. అనంతరం ఉపాధ్యాయ సంఘం నాయకులు మాట్లాడుతూ త్వరలో జరగబోయే కర్నూలు, కడప, అనంతపురం పశ్చిమ రాయలసీమ శాసన మండలి అభ్యర్థిగా పోటీచేస్తున్న వెన్నపూస రవీంద్రారెడ్డికి తమ సంపూర్ణ మద్దతును తెలియజేస్తున్నామని వారు పేర్కొన్నారు. అలాగే ఎన్నో సంవత్సరాల నుండి ఎదురు చూస్తున్న ఉపాధ్యాయుల పదోన్నతులను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కల్పించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఒక్క బనగానపల్లె నియోజకవర్గంలోనే దాదాపుగా వంద మంది ఉపాధ్యాయులకు పదోన్నతి లభించడం జరిగిందని అందుకు ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఉపాధ్యాయ సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ విద్యారంగంలో నూతన విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టడమే కాకుండా కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పనకొరకు నాడు-నేడు పథకం ద్వారా అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. ఒక్క బనగానపల్లె నియోజకవర్గంలోనే నాడు-నేడు పథకం ద్వారా రెండు విడతల్లో దాదాపు వంద కోట్ల రూపాయల నిధులు మంజూరు కావడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నూతన విద్యావిధానం ద్వారా ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించడం జరుగుతుందని వైసీపీ ప్రభుత్వంలో విద్యా, వైద్యరంగాల్లో ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకురావడం జరిగిందని తెలిపారు. అయితే ఉపాధ్యాయ,



ఉద్యోగులకు కొన్ని చిన్న చిన్న సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారానికి తనవంతుగా సీఎం దృష్టికి తీసుకువెళ్తానని ఉపాధ్యాయ సంఘాల నాయకులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. త్వరలో జరిగే పశ్చిమ రాయలసీమ శాసన మండలి అభ్యర్థిగా పోటీచేస్తున్న వెన్నపూస రవీంద్రారెడ్డికి తమ మద్దతు తెలిపి ఆయనను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె మండలం పీఆర్టీయు అధ్యక్షులు బాలమద్దిలేటి, సెక్రటరీ దస్తగిరి, అవుకు మండల అధ్యక్షులు షాషావలి, సెక్రటరీ రఫి, ఉపాధ్యాయులు రాంపుల్లారెడ్డి, జానకిరెడ్డి, వెంకటశివుడు, రామ చంద్రారెడ్డి, రఘునాథ్, ముకుందారెడ్డి, లక్ష్మినా రాయణరెడ్డి, సురేష్, ఉసేన్‌వలి, సజ్జాద్, భూపాల్, పీఆర్టీయు ఉపాధ్యాయ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు



**బనగానపల్లెరూరల్, అక్టోబర్23, ప్రభాతవార్త:** బనగానపల్లె నియోజకవర్గంలోని ప్రజలకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. దీపావళి పండుగ సందర్భంగా ప్రతి ఇంటా వెలుగులు నింపాలని, అందరు సుఖసంతోషా లతో గడపాలని ఎమ్మెల్యే కాటసాని ఆకాంక్షించారు. బాణసంచా కాల్చే సమయంలో జాగ్రత్తలు వహించాలని ఎమ్మెల్యే సూచించారు. నియోజకవర్గం లోని ప్రతిఒక్కరికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.



దీపలక్ష్మీ నమోస్తుతే..!
మనిషిలోని రాక్షస ప్రవృత్తిపై దూసిన చురకత్తి
దీపావళి..
అధర్మంపై ధర్మం, అన్యాయంపై న్యాయం..
మూర్ఖత్వంపై వివేకం, చెడుపై మంచి
విజయం..
అదే నిజమైన తిమిర సంహారం..
అందుకే..
"తమసోమా జ్యోతిర్గమయా" అంది వేదం..
కానీ..
మానవత్వం కనుమరుగై.. రాక్షస ప్రవృత్తే
ఫ్యాషనై పోయింది..
దాడులు, హత్యాయత్నాలు..
మహిళా అధికారుల, యుతులపై
దౌర్జన్యాలు..
పెచ్చుమీరి వికటాట్టహాసం చేస్తున్నా..
హామీలిచ్చి గద్దెనెక్కాక తెప్ప తగలేసిన..
నేటి పాలకుల్లో పశు మనస్తత్వమే తొంగి
చూస్తోంది..
ఆ పాపాలకే నరకాసుడని వధిస్తే..
ఇన్ని పాపాలు చేసిన నరాసురలనేం
చేయాలి..
రాచరికంలో చంపడమే రాజమార్గం..
ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం..
అవినీతి, అక్రమాలపై సంధించాలి....
అదే దీపావళి అంతరార్థం..

– కొమ్ము రామన్న, ప్రభాతవార్త, కోసిగి.

## బాణసంచా దుకాణాలను ప్రారంభించిన ఎమ్మెల్యే మరియు మేయర్

**కల్లూరు, అక్టోబర్23, ప్రభాతవార్త:** దీపావళి పండుగ సందర్భంగా మొట మొదటి సారిగా పాణ్యం నియోజకవర్గ పరిధిలోని కల్లూరు అర్బర్ 35వ వార్డు చెన్నమ్మసర్కిల్ సమీపంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన బాణసంచా దుకాణాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి రిబ్బన్ కట్‌చేసి లాంఛనంగా ప్రారంభించిన పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి మరియు కర్నూలు మేయర్ బి.వై.రామయ్య. ఈ సందర్భంగా కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ ముందుగా అందరికి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంవత్సరం మొదట సారిగా మన కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్‌లో బాణసంచా దుకాణాలను ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని దుకాణదారులు చుట్టుపక్కల ప్రాంత ప్రజలకు ధరలు అందుబాటులో ఉండేలా విక్రయించాలన్నారు. ఇందుకు సహకరించిన నగర మేయర్‌కు ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా స్థానిక వార్డు కార్పొరేటర్‌ను మరియు 16వార్డుల కార్పొరేటర్ల సహకారాన్ని అభినందించారు. అందరు ఇక్కడే బాణసంచా కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే కర్నూలు మేయర్ బి.వై.రామయ్య మాట్లాడుతూ కల్లూరు చెన్నమ్మ సర్కిల్ పరిధిలో బాణ సంచా దుకాణాలు ఉండాలని ఆలోచించి వాటి ఏర్పాటుకు సహకరించిన



ఎమ్మెల్యేకు మరియు కార్పొరేటర్లను అభినందించారు. ఈసారి 13 దుకాణలు ఏర్పాటు చేశారు. వచ్చే సంవత్సరం ఇంకా కాస్త ఎక్కువ దుకాణలు పెట్టి ఈ పరిసర ప్రాంతాలలో అందుబాటులో ఉండేలా చూస్తామని తెలిపారు. దీపావళి పండుగ సందర్భంగా అందరికి ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కార్పొరేటర్ కాపూరి మాధురి, కాపూరి వీరయ్య, పలువురు కార్పొరేటర్లు లక్ష్మికాంతరెడ్డి, నారాయణరెడ్డి, సుదర్శన్‌రెడ్డి మరియు సందెపోగు శివ, కాశన్న, సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకులకు పెద్దపీఠ వేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి

**– మంత్రి గుమ్మనూరు జయరాం**



**ఆలూరు, అక్టోబరు 23, ప్రభాతవార్త :** వాల్మీకులకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీఠ వేశారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. ఆదివారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మంత్రి జయరాం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మూడేళ్ల సుపరిపాలనలో అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేశారన్నారు. మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు తెదేపా అధినేత చంద్రబాబునాయుడు కుటుంబానికి తొత్తుగా వద్దు వాల్మీకుల సోదరులకు అండగా నిలవాలన్నారు. అసెంబ్లీలో ప్రతిపక్ష ఎమ్మెల్యే సమయంలో 2గంటల పోరాట ఫలితంగా కాల్వ శ్రీనివాసులుకు మంత్రి పదవి వచ్చిందని మంత్రి గుమ్మనూరు జయరాం గుర్తుచేశారు. 2014ఎన్నికల్లో బిజెపితో కలిసి పోటీ చేసిన తెదేపా పార్టీ కేంద్రంలో మద్దతు ఉన్నా ఎందుకు వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చలేదన్నారు. వాల్మీకులను ఎస్‌టిలో చేర్చడం కోసం సిఎం జగన్ ఏకసభ్య కమీషన్ ఏర్పాటు చేయడాన్ని వాల్మీకులందరు స్వాగతిస్తున్నారన్నారు. తెదేపా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చే విషయంలో తూతూమంత్రంగా వ్యవహరించారని ఎద్దేవ చేశారు. రిటైర్డ్ ఐఎఎస్ అధికారి శ్యామూల్ ఆనంద్ ఏకసభ్యుడిగా కమీషన్ నివేదిక మూడు నెలల్లో వచ్చిన తర్వాత ఎటువంటి న్యాయపరమైన చిక్కులు లేకుండ కేంద్రంలో వాల్మీకుల ఎస్‌టి బిల్లు అయ్యేవిధంగా చూస్తామన్నారు. ఇప్పటికైనా మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు తమ స్వార్థం కోసం రెచ్చగొట్టే మాటలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మంత్రి సోదరుడు, దేవరగట్టు ఆలయ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు, చింతకుంట సొసైటీ చైర్మన్ శ్రీనివాసులు, వాల్మీకి నాయకులు రాముడు, పరుశురాముడు తదితరులున్నారు.

## పండుగ వెళ్లుతున్నారా..? కాస్తా సమాచారము ఇవ్వండి



**కోవెలకుంట్ల, అక్టోబరు 23, ప్రభాతవార్త :** పండుగలకు, వివాహ శుభకార్యాలయాలు వెళ్లుతున్నారా. మాకు కాస్త సమాచారము ఇవ్వాలని సిఐ నారాయణరెడ్డి కోరారు. అదివారము అయన సర్కిల్ కార్యాలయలం విలేకర్లతోమాట్లాడుతూ పండుగ సమయాల్లో చోరీలు అదికంగా జరుగుతాయని చెప్పారు. వాటి నివారణకు గృహ యజమానులు పోలీసులకు సహకరించాలని చెప్పారు. ముఖ్యంగా దొంగ తనాల నివారణకు ప్రతి ఇంటి యజమాని పోలీసులకు సహకరిస్తే వాటిని చేదించవచ్చని చెప్పారు. మీకు బందువుల ఇళ్లకు వెళ్లు సమయంలో ఇంటి వద్ద విలువైన వస్తువులను నగదును బంగారు ను ఎటువంటి పరిస్థితుల్లో ఇంట్లో ఉంచరాదన్నారు. వాటిని సాద్యమైనంత వరకు బ్యాంకు లాకరులో ఉంచాలని చెప్పారు. అలాగే బీరువా తాళం వేసిన తరువాత తాళము చెవులు బీరువా పైన కాని బీరువాలో బట్టల కింద కాని లేదా పక్కన గోడమీద తగించడము కాని చేయరాదన్నారు. బయటకు వెళ్లనప్పుడు గాని లేదా ఇతర గ్రామాలకు వెళ్లు సమయంలో తులుపులను సెంటరు లాక్‌వేయండి ఇళ్లకు నాసి రకము తాళాలు వాడోద్దన్నారు. తాళం కనిపించకుండా కర్టైన్స్‌వేయాలన్నారు. అలాగే గ్రామాలకు వెళ్లు సమయంలో మీకు నమ్మకమైన వారికి అలాగే పోలీసులకు సమాచారము ఇవ్వాలని చెప్పారు. అలాగే ఊర్లకు వెళ్లిన పిదప మీ ఇంటి వద్ద ఉన్న వారికి అప్పుడప్పుడు పోన్ చేస్తు ఉండాలని చెప్పారు. అలాగే ఉదయ కాలం నందు స్త్రీలు ముగ్గులు వేయు సమయంలో బంగారు అభరనాలు కనిపించకుండా చీరను నిండుగా కప్పుకుపని వేసుకోవాలని చెప్పారు. అలాగే ఇంట్లో ఇంటి బయట సిసి కెమరాలను అమర్చుకోవాలని చెప్పారు. అలాగే గ్రామాల్లో కూడా కమిటిలు వేసుకుని సిసికెమరాలను అమర్చుకోవాలని చెప్పారు. అలాగే ప్రయాణ సమయాల్లో అపరిచితులు ఇచ్చిన తినుబండాలను తినవద్దని చెప్పారు. అలాగే రద్దీ సమయంలో మీ సెల్ పోన్ జాగ్రత్తంగా ఉంచుకోవాలని చెప్పారు.

## దేశాయ్‌క్రిష్ణకు ఘన నివాళి..

**– నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, రాజకీయ పార్టీల నాయకులు**



**కౌతాళం, అక్టోబర్23, ప్రభాతవార్త ;** వెస్సార్సీపీ సీనియర్ నాయకులు కీ.శే. దేశాయ్‌క్రిష్ణ సంస్కరణ సభ ఆదివారం ఆయన స్వగృహంలో నిర్వహించారు. పలు రాజకీయ పార్టీల నాయకులు దేశాయ్‌క్రిష్ణ నివాసం వద్ద ఏర్పాటు చేసిన సంస్కరణ సభకు హాజరయ్యారు. దేశాయ్ క్రిష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, యువ నాయకులు ప్రదీప్‌రెడ్డి, పార్టీ నాయకులు దేశాయ్‌క్రిష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. బాధితా కుటుంబాన్ని ఓదార్చారు. ఏ సమస్య వచ్చినా తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. దేశాయ్‌క్రిష్ణ లాంటి మంచి నాయకుడిని కోల్పోవడం బాధాకరమన్నారు. పార్టీకి తీరనిలోటని పేర్కొన్నారు. దేశాయ్‌క్రిష్ణ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. తెలుగుదేశం మండల నాయకులు చెన్నబసప్ప, సురేష్‌నాయుడు, వెంకటపతిరాజు, వైసీపీ నాయకులు దాట్ల కృష్ణంరాజు, గురునాథ్‌రెడ్డి, గురురాజగౌడ, నాగరాజుగౌడ, మండల నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్, గ్రామ ప్రజలు నివాళులు అర్పించారు.

## నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు

**– లైసెన్సులు ఉంటేనే క్రాకర్స్ విక్రయించాలి**
**– సబ్ కలెక్టర్, డీయస్పీ హెచ్చరిక**



**ఆదోనిటౌన్, అక్టోబర్23, ప్రభాతవార్త ;** బాణసంచా విక్రయ కేంద్రాల వద్ద నిబంధనలు పాటించకపోతే యాజమాన్యంపై కఠిన చర్యలు తప్పవని సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్, డీయస్పీ వినోద్‌కుమార్ సూచించారు. ఆదివారం స్థానిక మున్సిపల్ క్రీడా మైదానంలో తొమ్మిది బాణసంచా దుకాణ విక్రయ కేంద్రాల్లో వారు తనిఖీలు నిర్వహించారు. ముందుగా బాణసంచా దుకాణాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లైసెన్సులు ఉన్న వారే విక్రయాలు చేయాలని, లేనివారు అమ్మకాలు జరిపితే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. ఎన్ని రోజులకు పర్మీషన్ ఇచ్చి ఉంటే అన్ని రోజులు మాత్రమే విక్రయాలు జరపాలని, మరోచోట పెట్టుకుని అమ్మకాలు చేపడితే చర్యలు తీసుకుంటామన్నారు. కేంద్రాల వద్ద సేఫ్టీ నిబంధనలను పాటించాలన్నారు. రాష్ట్రంలో కొన్నిచోట్ల అగ్ని ప్రమాదాలు జరిగాయని, దానిని దృష్టిలో పెట్టుకొని దుకాణదారులు నిబంధనల ప్రకారం జాగ్రత్తగా ఉండాలన్నారు. వారితో పాటు సీఐలు విక్రమ్‌సింహా, శ్రీనివాసనాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

## మిస్‌డ్‌కాల్స్ ఇస్తే ఓటు నమోదుచేసుకోవచ్చు

**నంద్యాల విద్య, అక్టోబర్ 23, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో 18 సంవత్సరాలు నిండినవారు ఓటరుగా నమోదు చేయించుకునేందుకు భారత ఎన్నిల సంఘం ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసింది. రాష్ట్రంలో, దేశంలో, జిల్లాల్లో ఓటు నమోదుచేయించుకోవడంపై యువత అసక్తి చూపించకపోవడంతో ఎన్నికల సంఘం ప్రత్యేక ఏర్పాటు చేసింది. ఈనంబరుకు 8367797101 నంబరుకు మిస్‌డ్ కాల్ ఇస్తే ఓటరుగా నమోదుచేయించే ప్రక్రియను అందుబాటులోకి తెచ్చారు. ఈనెల 31వ తేదిలోపల అర్హతగల ప్రతిఒక్కరు ఓటును నమోదు చేయించుకోవాల్సిన అవశ్యకత జిల్లాల్లో, రాష్ట్రంలో దేశంలో ఓటర్ల నమోదు సంఖ్య తగ్గిపోవడంతో ఈప్రత్యేక ఏర్పాట్లను చేయడం జరిగింది. ఓటరుగా నమోదుకావడానికి మిస్‌డు కాల్స్ ఇచ్చిన అనంతరం విచారణ జేసి అర్హులైన ఓటరు లిస్టులో నమోదుచేయడం జరుగుతుంది.




## దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన.. మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి

**బనగానపల్లెరూరల్, అక్టోబర్23, ప్రభాతవార్త:** బనగానపల్లె నియోజకవర్గ ప్రజలకు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ దీపావళి పండుగ ప్రతిఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలని, అందరు ఆనందంగా పండుగ జరుపుకోవాలన్నారు. అలాగే పండుగ సందర్భంగా పిల్లలు, పెద్దలు బాణసంచా కాల్చే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామాలలోని ప్రజలకు పేరు పేరునా బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.



## గడప గడపకు మన ప్రభుత్వం

**కల్లూరు, అక్టోబర్23, ప్రభాతవార్త:** కల్లూరు మండలంలోని 34వ వార్డు శివరామకృష్ణనగర్ మరియు బృందావన్ కాలనీలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి వార్డులోని గడప గడపకు వెళ్లి రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న జనరంజక పాలన, అవినీతిరహిత పాలన గురించి ప్రజలకు వివరిస్తూ అలాగే ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు. అలాగే ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హత కలిగిన ప్రతిఒక్కరికి అందేలా చూడాలని సంబంధిత సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కార్పొరేటర్ ఎరుకల వెంకటేశ్వర్లు, స్టాండింగ్ కమిటీ సానా శ్రీనివాసులు, కార్పొరేటర్లు కాపూరి మాధురి, కల్లూరు మండల జెడ్పీటీసీ ఆలా ప్రభాకర్‌రెడ్డి మరియు కార్పొరేటర్లు అలాగే కాటసాని శివనరసింహారెడ్డి ఫాలోవర్ మరియు సోషల్ మీడియా ఇన్‌చార్జ్ నాయుడు, దామోదర్‌రెడ్డి, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## బాణసంచా దుకాణదారులు.. ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

**–సీఐ సుబ్బరాయుడు**

**బనగానపల్లెరూరల్, అక్టోబర్23, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలో ఏర్పాటు చేసుకున్న బాణసంచా దుకాణదారులు ప్రభుత్వ నియమనిబంధనలను పాటించాలని బనగానపల్లె సీఐ సుబ్బరాయుడు సూచించారు. ఈ సందర్భంగా సీఐ సుబ్బరాయుడు మాట్లాడుతూ దుకాణదారులు నిబంధనలను ఉల్లంఘిస్తే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆదివారం ఉదయం ఆయన స్థానిక జీఎం టాకీస్ సమీపంలో ఏర్పాటుచేసిన బాణసంచా విక్రయ కేంద్రాలను బనగానపల్లె ఫైర్‌స్టేషన్ అధికారి నరసింహులతోపాటు అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా బాణసంచా విక్రేయ కేంద్ర నిర్వాహకులను సమావేశపరిచి నిబంధనల మేరకు బాణసంచా విక్రయించాలని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బనగానపల్లె పట్టణంలో ఐదు దుకాణలకు లైసెన్సులు మంజూరయ్యాయని అనుమతులులేనివారు దుకాణాలు ఏర్పాటుచేస్తే వారి పై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విక్రయదారులు తమ దుకాణాలు కనీసం పది అడుగుల దూరంలో ఉండేలా పాటించాలన్నారు. ప్రజలు కూడా ప్రభుత్వం నుంచి లైసెన్సులు పొందినవారి దగ్గర మాత్రమే బాణసంచా కొనుగోలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా స్థానిక ఫైర్‌స్టేషన్ అధికారులు విక్రయ కేంద్రాల వద్ద మంటలను ఆర్పే సిలిండర్లను ఏర్పాటు చేశారు. ప్రతిఒక్కరు ఈ దీపావళి పండుగను అన్ని జాగ్రత్తలు పాటిస్తూ ఆనందంగా జరుపుకోవాలని బనగానపల్లె పట్టణ సీఐ సుబ్బరాయుడు ఆకాంక్షించారు.



# అంగరంగ వైభవంగా షేక్షావలి, షాషావలి ఉరుసు ఉత్సవాలు





**హొళగుంద, అక్టోబరు 23, ప్రభాతవార్త** రాష్ట్రంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన ఎల్లార్తి శ్రీ షేక్షావలి, షాషావలి 360వ ఉరుసు ఉత్సవాలు ఆదివారం అశేష భక్తజనుల మద్య అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా హొళగుంద మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో వెలసిన శ్రీషేక్షావలి షాషావలి దర్గాలు హిందూముస్లింలకు ప్రతీకగా నిలిచాయి. ఎంతో మహిమానిత్యం కలిగిన దర్గాను దర్శించుకునేందుకు భక్తులు ప్రతి అమావాస్య, గురువారం రావడం ఆనవాయితీ. ఉరుసు ఉత్సవాల్లో భాగంగా శనివారం వేకువజామున దర్గా పీఠాధిపతి నూర్ బాబా ఆద్వర్యంలో భక్తిశ్రద్ధలతో గంధం కార్యక్రమం నిర్వహించారు. గంధం కార్యక్రమానికి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీ షేక్షావలి, షాషావలి దర్గాలో భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి ఫాతేహాలు నిర్వహించి తమ మొక్కుబడులను చెల్లించుకుని నైవేద్యం సమర్పించారు. ఆదివారం ఉరుసు సందర్భంగా ఆంధ్రభక్తులే కాకుండ కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుండి పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వచ్చిన భక్తాదులకు దర్గా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఉరుసు సందర్భంగా దర్గాను రంగురంగుల విదుృత్ దీపాలతో అందంగా ముస్తాబు చేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ ఆలూరు సిఐ ఈశ్వరయ్య ఆద్వర్యంలో హొళగుంద, హాలహర్వి ఎస్ఐలు అబ్దుల్ జహీర్, విజయ్‌కుమార్‌లు భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.